RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:153 SATURDAY ,NOVEMBER 14 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :153 శనివారం, నవంబర్ 14, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



కేసీఆర్ నాయకత్వంలో గులాబీ దళం

మహాసంగ్రామానికి సిద్ధం

- ఒంటరి పోరుకే సిద్ధం.. నాయకత్వంపై పూర్తి స్పష్టత
- సంస్థాగత బలోపేతమే విజయసూత్రం
- పదేళ్ల ప్రగతి ప్రస్థానమే ప్రచారాస్త్రం
- యువత, రైతుల పక్షాన నిరంతర పోరాటం
- మళ్లీ గులాబీ ప్రభంజనం ఖాయం

క్షేత్రస్థాయి బలోపేతమే లక్ష్యంగా కేటీఆర్ దిశానిర్దేశం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారాన్ని కైవసం చేసుకునే లక్ష్యంతో బీఆర్ఎస్ ఇప్పటి నుంచే పూర్తిస్థాయి కార్యాచరణతో రంగంలోకి దిగింది. తెలంగాణ సాధకుడు, పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ గులాబీ జెండాను రెపరెపలాడించేందుకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తున్నారు. గతంలో పార్టీ తరఫున కీలక బాధ్యతలు నిర్వర్తించిన మిగతా2లో

ఎల్‌నినో ఎఫెక్ట్ ఢిల్లీకి

సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 15న ప్రధాని నరేంద్ర మోదీని కలవనున్నారు. ఈ భేటీలో సీఎం వెంట నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొననున్నారు. ఎల్‌నినో వల్ల తలెత్తే సమస్యలను ప్రధానికి వివరించి, కేంద్ర సాయం కోరనున్నట్లు తెలుస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడిందని, రిజర్వాయర్లలో నీటి కొరత తీవ్రంగా ఉందని సీఎం గత నెల 15న మంత్రులతో సమీక్షలో చెప్పారు. ఎల్‌నినోను ఆయన "సహజ విపత్తు"గా పేర్కొన్నారు. నవంబర్‌లో అఖిలపక్ష బృందంతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా కేంద్ర మంత్రులను కలిసి సాయం కోరతానని అప్పుడే ప్రకటించారు. అంతకుముందు సెప్టెంబర్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి ఎల్‌నినో సవాళ్ల పరిష్కారానికి కేంద్ర మద్దతు కోరారు. ఈ నెల 7న కొడంగల్ పర్యటనలో సీఎం, ఎల్‌నినో వల్ల వర్షాలు తక్కువగా పడటమే కాకుండా తీవ్రమైన వేడి కూడా ఉంటుందని, రానున్న ఎనిమిది నెలలు కష్టకాలమని చెప్పారు...

కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులకు కసరత్తు



పాత సంస్థలకే రూ.4,200 కోట్ల పనుల అప్పగింతకు యోచన...?

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ : కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులకు సిద్ధం కావాలని పాత కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం సూచించినట్లు సమాచారం. పరిపాలన అనుమతులు, మంత్రివర్గ ఆమోదం తదితర ప్రక్రియల తర్వాత అధికారికంగా ఆదేశాలిస్తామని వెల్లడించింది. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించి రూ.4,200 కోట్ల పనులను పాత కాంట్రాక్టర్‌కే ఇవ్వాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. గురువారం సంబంధిత కాంట్రాక్టర్లతో నిర్వహించిన మిగతా2లో



మీనాక్షి నటరాజన్ స్థానంలో కొత్త ఇన్‌చార్జ్ ఎవరు?

తెలంగాణ కాంగ్రెస్‌పై అధిష్టానం కసరత్తు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ బాధ్యతల నుంచి మీనాక్షి నటరాజన్ తప్పుకుని ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లడంతో ఆ స్థానంలో కొత్త ఇన్‌చార్జ్‌ను నియమించేందుకు పార్టీ అధిష్టానం కసరత్తు వేగవంతం చేసింది. లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో పది నెలల ప్రత్యేక కోర్సులో చేరేందుకు ఆమె పార్టీ బాధ్యతల నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన కీలక ఇన్‌చార్జ్ పదవిని ఎవరికి అప్పగిస్తారనే అంశంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.ఢిల్లీలో ముమ్మర చర్చలు.. రేసులో సీనియర్ నేతలు రాష్ట్రంలో ప్రభుత్వం మరియు పార్టీ మధ్య సమన్వయం సాధిస్తూ సంస్థాగత మిగతా2లో

ఆటో డ్రైవర్లకు సొంతింటి భాగ్యం..

హైదరాబాద్‌లో 'ఆటోనగర్ కాలనీలు'..

తొలి విడతలో 2 వేల ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.. ఉత్తర్వులు జారీ..

హైదరాబాద్ ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. నగరంలోని ఆటో రిక్షా కార్మికుల కోసం ప్రత్యేకంగా 'ఆటోనగర్ కాలనీలు' ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి విడతలో 2 వేల ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.





వీకేజీలు దాచేందుకే హరీశ్ బ్లాస్టింగ్ డ్రామా

కవిత సంచలన ఆరోపణలు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి సిద్దిపేట: సిద్దిపేట జిల్లా మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని, దీనిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ అంశంపై నవంబర్ 19వ తేదీన ముఖ్యమంత్రి స్పందించాలని ఆమె బహిరంగ సవాల్ విసిరారు. సిద్దిపేట జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆమె, మాజీ మంత్రి హరీశ్‌రావు లక్ష్యంగా తీవ్రస్థాయిలో సంచలన ఆరోపణలు చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని అక్రమంగా పెంచేశారని కవిత ఆరోపించారు. తొలుత 6 వేల కోట్ల రూపాయలుగా ఉన్న ప్రాజెక్టు అంచనాను 9 వేల కోట్ల రూపాయలకు ఎందుకు పెంచాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని ఆమె ప్రశ్నించారు. ఈ అదనపు 3 వేల కోట్ల రూపాయల వ్యయం వెనుక భారీ ఎత్తున అవినీతి దాగి ఉందని, హరీశ్‌రావు అక్రమాల 2లో

హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ భగవత్



- పోలీస్ కమిషనరేట్ లో పదవీ బాధ్యతలను స్వీకరించిన మహేశ్ భగవత్
- శాంతిభద్రతలు, మహిళా భద్రత, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యమని వెల్లడి
- భూ తగాదాలు, పదేపదే నేరాలకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరిక

తెలంగాణ పత్రిక : హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి మహేశ్ భగవత్ బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనరేట్ లోని తన ఛాంబర్ లో సంబంధిత ఫైళ్లపై సంతకాలు చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తనకు అవకాశం 2లో

క్యాన్సర్ మందుల ధరలకు కేంద్రం కళ్లెం

40 వేల రూపాయల మందు 2,720 రూపాయలకే..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: క్యాన్సర్ బాధితులకు కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద ఊరటనిచ్చింది. ప్రాణాధారమైన క్యాన్సర్ మందుల ధరలను గణనీయంగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకోవడంతో, వాటి గరిష్ఠ చిల్లర ధరలు భారీగా దిగివచ్చాయి. రొమ్ము క్యాన్సర్ చికిత్సలో వాడే ఆర్పీజీ లైఫ్ సైన్సెస్ సంస్థకు చెందిన 'పాల్బోప్రో' క్యాప్సూల్స్ ధర 40,421 రూపాయల నుంచి ఏకంగా 2,720 రూపాయలకు తగ్గింది. మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

కేసీఆర్ నాయకత్వంలో గులాబీ దళం మహాసంగ్రామానికి సిద్ధం

గతంలో పార్టీ తరపున కీలక బాధ్యతలు నిర్వర్తించిన నేతలందరూ నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడాలని కేటీఆర్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

సంస్థాగత బలోపేతమే విజయసూత్రం

పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేసే బాధ్యతను అధిష్ఠానం కేటీఆర్‌కు అప్పగించింది. ఇందులో భాగంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని కమిటీలను సమన్వయం చేస్తూ, కొత్త ఉత్సాహంతో ముందుకు నడిపించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. పార్టీకి వెన్నెముకలా నిలిచే కార్యకర్తలకు ఎప్పటికప్పుడు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, సీనియర్ నేతల అనుభవాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని నాయకత్వం నిర్ణయించింది. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా గులాబీ శ్రేణులు కదులుతున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

పదేళ్ల ప్రగతి ప్రస్థానమే ప్రచారాస్త్రం

తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ సారథ్యంలో పదేళ్ల పాటు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమకు ప్రధాన బలమని బీఆర్ఎస్ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా పథకాలు, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ సరఫరా దేశానికే ఆదర్శంగా నిలిచాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని బీఆర్ఎస్ శ్రేణులు గుర్తుచేస్తున్నాయి. అలాగే, ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించిన మిషన్ భగీరథ, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, గురుకుల పాఠశాలల ఏర్పాటు ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు జరిగిన మేలును ప్రజలకు వివరిస్తూ మళ్లీ గులాబీ పాలన అవసరాన్ని పార్టీ నేతలు చాటిచెబుతున్నారు.

ఒంటరి పోరుకే సిద్ధం.. నాయకత్వంపై పూర్తి స్పష్టత

రాజకీయ పొత్తుల విషయంలో వస్తున్న ఊహాగానాలకు కేటీఆర్ ఇప్పటికే స్పష్టమైన సమాధానమిచ్చారు. భారతీయ జనతా పార్టీతో ఎట్టి పరిస్థితుల్లోనూ పొత్తు ఉండదని తేల్చిచెప్పారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేసి సత్తా చాటిందని గుర్తుచేస్తూ, రాబోయే ఎన్నికల్లోనూ ఒంటరి పోరుకే సిద్ధమని ప్రకటించారు. అంతేకాకుండా, తదుపరి ఎన్నికల్లో కేసీఆరే తమ ముఖ్యమంత్రి అభ్యర్థి అని, ఆయన మార్గదర్శకత్వంలోనే తెలంగాణను మళ్లీ ప్రగతి పథంలో నడిపిస్తామని కేటీఆర్ స్పష్టం చేయడం ద్వారా పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపారని ఆ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

యువత, రైతుల పక్షాన నిరంతర పోరాటం

రాబోయే ఎన్నికల్లో యువత, విద్యార్థులు, నిరుద్యోగులు మరియు రైతుల పాత్ర అత్యంత కీలకం కానుందని బీఆర్ఎస్ వ్యూహకర్తలు భావిస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు, యువతకు జరిగిన మేలును వివరిస్తూ, ప్రస్తుత ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నారు. మరోవైపు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా నాయకత్వం చర్యలు తీసుకుంటోంది.

మళ్లీ గులాబీ ప్రభంజనం ఖాయం

రాష్ట్రంలోని ప్రస్తుత పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ఇప్పుడే ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ ఘనవిజయం సాధించడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశంలో రాజ్యాంగబద్ధమైన న్యాయపోరాటాన్ని కొనసాగిస్తూనే, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి...

కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులకు కసరత్తు

గురువారం సంబంధిత కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమావేశంలో నీటి పారుదల శాఖ కార్యదర్శి ఈ మేరకు సమాచారం ఇచ్చి, పనులు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు సమాచారం. పరిపాలన అనుమతులు, మంత్రివర్గ ఆమోదం తదితర ప్రక్రియల తర్వాత అధికారికంగా ఆదేశాలిస్తామని, ఈలోగా యంత్రాల సమీకరణ, క్యాంపుల ఏర్పాటుకు భూ సమీకరణ తదితర పనులు ప్రారంభి ంచాలని తెలిపినట్లు సమాచారం. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ భూమి లోపలికి కుంగడం, భారీ పియర్స్ దెబ్బతినడం, పైపింగ్ తదితరాలపై విచారించిన విజిలెన్స్ విభాగం బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేయడం, మరోవైపు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పునరుద్ధరణకు అయ్యే ఖర్చును నిర్మాణ సంస్థ నుంచే వసూలు చేయాలని సూచించిన సంగతి తెలిసిందే. కానీ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కొత్త సంస్థకు కాకుండా బ్యారేజీ నిర్మించిన సంస్థతోనే పనులు చేయించడం ద్వారా జాప్యాన్ని నివారించవ చ్చనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పని పూర్తయినట్లు ఈ సంస్థకు ఇచ్చిన సర్టిఫికెట్‌ను కూడా ప్రస్తుత ప్రభుత్వం గతంలోనే రద్దు చేసింది. అయితే జస్టిస్ పీసీ ఘోష్ సిఫార్సు చేసినట్లుగా మేడిగడ్డ వరకు మళ్లీ చేయాల్సిన పనుల కు నిర్మాణ సంస్థ నుంచి సొమ్ము రికవరీ చేయాలని కొందరు అధికారులు సర్కారుకు స్పష్టం చేసినట్లు సమాచారం. దీనికి నిర్మాణ సంస్థ అంగీకరిస్తుందో లేదో అన్నది వేచి చూడాల్సిందే. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనులను పాత ఏజెన్సీలకే ఇవ్వనున్నట్లు స్పష్టమైంది. కేబినెట్ మంత్రులతో ఇటీవల సీఎం సమావేశమైన సందర్భంగా మూడు బ్యారేజీల పరిస్థితి, నీటిని ఎత్తిపోయలేకపోవడానికి కారణాలు, పునరుద్ధరణ పనుల గురించి పూర్తిగా విశ్లేషించారు. దీనికి కొనసాగింపుగా గురువారం నీటి పారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్ వద్ద జరిగిన సమావేశంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ సంస్థలు ఎల్ అండ్ టీ, ఆఫ్కాన్స్, నవయుగ సంస్థల ప్రతినిధులు, ప్రత్యేక కార్యదర్శి పరీక్షిత్ మెహ్రా, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నట్లు తెలిసింది. బ్యారేజీలకు సంబంధించి గతంలో చేసిన పనులకు సంబంధించిన మరమ్మతులకు అయ్యే ఖర్చును ఏజెన్సీలే భరించాలని, అదనంగా చేయాల్సిన పనులకు ప్రభుత్వం చెల్లిస్తుందని అధికారులు ఆయా సంస్థలకు తెలిపినట్లు సమాచారం. స్టిల్లింగ్ బేసిన్ విస్తరణ, దీనికి తగ్గట్లుగా పియర్స్ విస్తరణ, సీసీ బ్లాకులు, ఆర్‌సీసీ డయాఫ్రం కట్ ఆఫ్ వాల్ నిర్మాణం తదితర పనులన్నీ అదనపు పనులు చేసే జాబితాలో ఉన్నాయి. డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌ను అదనపు పనులకు మాత్రమే కాకుండా బ్యారేజీలకు కూడా పొడిగించాల్సి ఉంటుందని అధికారులు సూచించారు. దీనిపై నిర్మాణ సంస్థలు తుది నిర్ణయానికి రావాల్సి ఉందని నీటి పారుదల శాఖ అధికార వర్గాలు తెలిపాయి. మేడిగడ్డ బ్యారేజీని గతంలో డిజైన్ చేసినట్లుగా ప్రస్తుతం కూడా 82 వేల క్యూమెక్కుల వరద ప్రవాహానికే ఉండాలని కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) స్పష్టం చేసినట్లు తెలిసింది. 2023లో సీడబ్ల్యూసీ డేటా ఆధారంగా మేడిగడ్డ వద్ద 72 వేల క్యూమెక్కుల వరద ప్రవాహానికి డిజైన్ చేస్తే సరిపోతుందని డిజైనర్ కన్సల్టెన్సీ సంస్థ ఆఫ్రీ ప్రతిపాదించగా, ఆమోదం కోసం నీటి పారుదల శాఖ కేంద్ర జలసంఘానికి పంపింది. 72 వేల క్యూమెక్కులకు ఆమోదిస్తే ఏడో బ్లాక్ పూర్తిగా తొలగించకుండా నాన్ ఓవర్‌ఫ్లో బ్యారేజీగా మార్చితే సరిపోతుందని అధికారులు భావించారు. అయితే సీడబ్ల్యూసీ మాత్రం మేడిగడ్డ వద్ద 82 వేల క్యూమెక్కులకే డిజైన్ ఉండాలని స్పష్టం చేసినట్లు నీటి పారుదల శాఖ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది. దీన్ని పరిగణనలోకి తీసుకుంటే ఏడో బ్లాక్‌ను పూర్తిగా పునరుద్ధరించాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అధిక వ్యయం మేడిగడ్డకే పునరుద్ధరణ పనులకు పన్నులతో కలిపి మేడిగడ్డ బ్యారేజీకి రూ.1,883 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అన్నారం బ్యారేజీకి రూ.1,205 కోట్లు, సుందిళ్లకు రూ.1,160 కోట్లు అవుతుందని ఇంజినీరింగ్ అధికారులు తేల్చారు. గతంలో బ్యారేజీల నిర్మాణానికి అయిన ఖర్చులో 60 శాతం వరకు పునరుద్ధరణకు వెచ్చించాల్సి ఉంటుందని, ఇంత భారీ మొత్తం పనులు నామినేషన్ పద్ధతిలో ఇవ్వడంపై చర్చ జరిగినా వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి పునరుద్ధరణ పనుల్లో పురోగతి సాధించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మేడిగడ్డ ఏడో బ్లాక్‌ను పూర్తిగా బాగు చేయాలంటే మరింత వ్యయమవుతుంది. అయితే ఈ భారాన్ని మోయడానికి నిర్మాణ సంస్థ ముందుకొస్తుందా లేదా అనే అంశాలను చూడాల్సి ఉంది...

ఆటో డ్రైవర్లకు సొంతింటి భాగ్యం..

హైదరాబాద్ ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. నగరంలోని ఆటో రిక్షా కార్మికుల కోసం ప్రత్యేకంగా 'ఆటోనగర్ కాలనీలు' ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి విడతలో 2 వేల ఇండ్లు నిర్మించేం దుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరా బాద్, పరిసర ప్రాంతాల్లో ఆటో రిక్షా కార్మికుల కోసం ప్రత్యేక గృహ నిర్మాణ పథకాన్ని (అఫర్డబుల్ హౌసింగ్ స్కీమ్) చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలని తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటిని పరిశీలించిన ప్రభుత్వం, 'ఆటోనగర్ కాలనీ' పేరుతో పథకాన్ని అమలు చేసేందుకు హౌసింగ్ బోర్డుకు అనుమతి మంజూరు చేసింది. ప్రతి పేద కుటుం బానికి సొంతింటి కల నెరవేర్చాలన్న ప్రభుత్వ విధానంలో భాగంగా 'ఇందిరమ్మ ఇండ్ల టవర్ల' తరహాలోనే వీటిని నిర్మించనున్నారు. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలోని నాలుగు ప్రాంతాల్లో మొత్తం 2,000 ఈడబ్ల్యూఎస్ (జుబొ) ఫ్లాట్లు నిర్మిస్తారు. బండ్లగూడ (ఎల్‌ఐజీ కాలనీ)లో 500, గంధంగూడలో 500, పేట్ బషీరాబాద్ (పెద్దషీరాబాద్)లో 500, జల్‌పల్లి లేదా లక్ష్మిగూడలో 500 చొప్పున ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నారు. తక్కువ ధరకే సొంతింటి అవకాశం కలగడం ద్వారా ఆటో డ్రైవర్ల జీవనోపాధికి ఇది ఎంతో ఊతమిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

లీకేజీలు దాచేందుకే హరీశ్ బ్లాస్టింగ్ డ్రామా కవిత సంచలన ఆరోపణలు..!

సిద్దిపేట జిల్లా మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని, దీనిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ అంశంపై నవంబర్ 19వ తేదీన ముఖ్యమంత్రి స్పందించాలని ఆమె బహిరంగ సవాల్ విసిరారు. సిద్దిపేట జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆమె, మాజీ మంత్రి హరీశ్‌రావు లక్ష్యంగా తీవ్రస్థాయిలో సంచలన ఆరోపణలు చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని అక్రమంగా పెంచేశారని కవిత ఆరోపించారు. తొలుత 6 వేల కోట్ల రూపాయలుగా ఉన్న ప్రాజెక్టు అంచనాను 9 వేల కోట్ల రూపాయలకు ఎందుకు పెంచాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని ఆమె ప్రశ్నించారు. ఈ అదనపు 3 వేల కోట్ల రూపాయల వ్యయం వెనుక భారీ ఎత్తున అవినీతి దాగి ఉందని, హరీశ్‌రావు అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని కోరారు. ప్రాజెక్టు నాణ్యత విషయంలోనూ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు ధ్వంసానికి హరీశ్‌రావే ప్రధాన కారణమని ఆమె విమర్శించారు. ప్రాజెక్టు కట్టకు ఏర్పడిన లీకేజీలను బయటకు తెలియకుండా కప్పిపుచ్చేందుకే గతంలో హరీశ్‌రావు బ్లాస్టింగ్ డ్రామా ఆడారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. నాసిరకం పనులతో ప్రాజెక్టు భద్రతను ప్రమాదంలోకి నెట్టారని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకూడదని కవిత అన్నారు. మల్లన్నసాగర్ లోపాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి నిజాలను ప్రజల ముందుంచాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. నవంబర్ 19వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూస్తామని కవిత స్పష్టం చేశారు...

మీనాక్షి నటరాజన్ స్థానంలో కొత్త ఇన్‌చార్జ్ ఎవరు..

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ బాధ్యతల నుంచి మీనాక్షి నటరాజన్ తప్పుకుని ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లడంతో ఆ స్థానంలో కొత్త ఇన్‌చార్జ్‌ను నియమించేందుకు పార్టీ అధిష్టానం కసరత్తు వేగవంతం చేసింది. లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో పది నెలల ప్రత్యేక కోర్సులో చేరేందుకు ఆమె పార్టీ బాధ్యతల నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన కీలక ఇన్‌చార్జ్ పదవిని ఎవరికి అప్పగిస్తారనే అంశంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఢిల్లీలో ముమ్మర చర్చలు.. రేసులో సీనియర్ నేతలు రాష్ట్రంలో ప్రభుత్వం మరియు పార్టీ మధ్య సమన్వయం సాధిస్తూ సంస్థాగత బలోపేతం చేసే సమర్థవంతమైన నాయకుడి కోసం ఏఐసీసీ అధిష్టానం అన్వేషిస్తోంది. మీనాక్షి నటరాజన్ స్థానంలో కొత్త వంటి సీనియర్ నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. త్వరలోనే అధిష్టానం దీనిపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి...

క్యాన్సర్ మందుల ధరలకు కేంద్రం కళ్లెం



క్యాన్సర్ బాధితులకు కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద ఊరటనిచ్చింది. ప్రాణాధారమైన క్యాన్సర్ మందుల ధరలను గణనీయంగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకోవడంతో, వాటి గరిష్ఠ చిల్లర ధరలు భారీగా దిగివచ్చాయి. రొమ్ము క్యాన్సర్ చికిత్సలో వాడే ఆర్పీజీ లైఫ్ సైన్సెస్ సంస్థకు చెందిన 'పాల్బోప్రో' క్యాప్సూల్స్ ధర 40,421 రూపాయల నుంచి ఏకంగా 2,720 రూపాయలకు తగ్గింది. ఈ ప్యాక్‌లో మొత్తం 21 క్యాప్సూల్స్ ఉంటాయి. అదేవిధంగా ప్రోస్టేట్ క్యాన్సర్ చికిత్సలో వాడే ఆర్విన్‌కేర్ ఫార్మా సంస్థకు చెందిన 'అబిరాన్' మాత్రల ధర 41,250 రూపాయల నుంచి 3,218 రూపాయలకు దిగివచ్చింది. కొత్తగా నిర్ణయించిన ధరల కంటే ఎక్కువకు మందులు అమ్మడానికి మందుల దుకాణాలు, ఆస్పత్రుల ఫార్మసీలకు ఎలాంటి అనుమతి లేదని కేంద్రం కఠినంగా స్పష్టం చేసింది. మందుల ప్యాకెట్లపై ముద్రించిన కొత్త ధరను తప్పనిసరిగా పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని జాతీయ ఔషధ ధరల నియంత్రణ మండలి ప్రజలకు సూచించింది. 'ఫార్మా సహీదామ్' మొబైల్ యాప్ లేదా మండలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా మందుల అసలు ధరలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవచ్చని తెలిపింది. ఎవరైనా నిర్దేశించిన ధరల కంటే ఎక్కువకు విక్రయిస్తే 'ఫార్మా జన్ సమాధాన్' పోర్టల్‌లో లేదా 1800-111-255 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అధికారులు పేర్కొన్నారు...

హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ భగవత్



హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి మహేశ్ భగవత్ బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనరేట్ లోని తన ఛాంబర్ లో సంబంధిత ఫైళ్లపై సంతకాలు చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం నూతన సీపీ మహేశ్ భగవత్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రాధాన్యతలను స్పష్టం చేశారు. "హైదరాబాద్‌లో శాంతి భద్రతలు, మహిళా భద్రత, ట్రాఫిక్ వంటివి కీలక అంశాలు. ప్రతి ఏటా 1.80 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. అందుకే ఈ అంశాలకు మేము ప్రాధాన్యమిస్తాం. మరోవైపు భూమి విలువ పెరగడం వల్ల భూ తగాదాల్లో దాడులు జరుగుతున్నాయి. వీటిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. నగరంలో పదేపదే నేరాలకు పాల్పడే అలవాటున్న నేరగాళ్లపై అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్‌లో సైబర్ నేరాల కట్టడి, డయల్ 100, 112 ఎమర్జెన్సీ సేవల బలోపేతం, విజిబుల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత సమర్థంగా ముందుకు తీసుకెళతామని చెప్పారు.

ప్రజలకు పోలీసు అధికారులు పారదర్శకంగా సేవలందించాలి: ఏఎస్పీ సాయికిరణ్







-ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి:

తానూర్:13నవంబర్(తెలంగాణ పత్రిక)

తానూర్ పోలీస్ స్టేషన్ ను బైంసా ఏఎస్పీ సాయికిరణ్ శుక్రవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునికి భేదభావం లేకుండా పారదర్శకంగా మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని ఎఎస్పి సాయి కిరణ్ పోలీస్ అధికారులను ఆదేశించారు స్టేషన్‌లోని కేసుల పురోగతి, రికార్డులు, వివిధ ఫైళ్లను పరిశీలించి సిబ్బందితో సమీక్షించారు. హిస్టరీ షీట్లు, పాత పెండింగ్ కేసులు, ఇటీవల నమోదైన కేసులు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరిత గతిన పరిష్కరించాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

విద్యార్థులకు పోలీస్ విధులపై అవగాహన:

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిస్నవరీ పాఠశాల విద్యార్థులతో ఏఎస్పీ మాట్లాడారు. పోలీసుల విధులు, బాధ్యతలు, ప్రజలకు అందించే సేవలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రను వివరించారు.

బ్లాక్‌స్పాట్స్ వద్ద భద్రతా చర్యలు:

ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరిగిన బెల్తరోడా, బోసి గ్రామాల పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను ఏఎస్పీ స్వయంగా పరిశీలించారు. జాతీయ రహదారి 161 బీబీపై ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముధోల్ సీఐ రవీందర్ ఎన్‌హెచ్ఏఐ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ముధోల్ సీఐ రవీందర్, తానూర్ ఎస్సై షేక్ జుబేర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

36వ అఖిల భారత కిసాన్ మహాసభలను విజయవంతం చేయాలి

-ప్రజాసంఘాల నాయకుల పిలుపు

పాలకుర్తి నవంబర్ 13(తెలంగాణ పత్రిక):



నల్లగొండలో నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని మంచుప్పుల గ్రామ ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రకు ప్రతీకగా నిలిచిన నల్లగొండ గడ్డపై జరుగుతున్న ఈ మహాసభలు దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి, వారి హక్కుల సాధన కోసం భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశం చేయడానికి ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు. దేశంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, పెట్టుబడి భారంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, వ్యవసాయ కార్మికులకు పని భద్రత, కనీస వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులను సాధించు కోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ నేపథ్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం జరిగే 36వ అఖిల భారత కిసాన్ మహాసభలకు దళితులు, పేదలు, కార్మికులు, రైతులు, ప్రజాస్వామిక శక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు కాకర్ల బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కాకర్ల చిన్నబాబు, కెవిపిఎస్ మండల కార్యదర్శి బాణాల వెంకన్న, యాదమ్మ, కన్న, సోమయ్య, చంద్రయ్య, లక్ష్మి, పద్మ, మైసమ్మ, రేణుక, సోమనర్సయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





-ఇష్టపడి చదివితేనే లక్ష్యం సాధ్యం: ఎంఈఓ నరేందర్

తానూర్: నవంబరు 13 (తెలంగాణ పత్రిక)

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని ఎంఈఓ నరేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఒకరోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠాలను బోధించారు.ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మాధవరావు, సుదర్శన్,రజనీకాంత్,శిరీష్ కుమార్,పీఈటి లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రబీ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి

-వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.

జగిత్యాల,(తెలంగాణ పత్రిక) నవంబర్ 13



రబీ 2026-27 సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని నేపథ్యంలో వరి సాగుకు బదులుగా ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయం, విద్య, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, విబిజి రామ్ జీ పనుల పురోగతిపై సమీక్షించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరును ఎఫ్‌ఆర్ఎస్ ద్వారా పర్యవేక్షిస్తూ కనీసం 90 శాతానికి పెంచాలని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు,తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, వీధి కుక్కల సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని, యెల్లంపల్లి కాలువల నెట్‌వర్క్ స్టేజ్-2 ప్యాకేజీలు 1, 2, 3తో పాటు కాళికోట సూరమ్మ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు జారీ చేశామని, ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు.అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులు, భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ, ఆర్డీఓలు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్యకు మాతృ వియోగం

-పరామర్శించిన తెలంగాణ పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దుర్గం సురేష్ గౌడ్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) నవంబర్, 13



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పర్లపల్లి గ్రామ సర్పంచ్(మాజీ జెడ్పిటిసి)జోరుక సదయ్య తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ పత్రిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డి ఎస్ న్యూస్ సి ఈ వో దుర్గం సురేష్ గౌడ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ, "లక్ష్మమ్మ మృతి బాధాకరమని, తల్లిని కోల్పోవడం సదయ్య కుటుంబంలో విషాదాన్ని మిగిల్చిందని, ఆమె పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమెకు స్వర్గలోక పత్రస్తు కలగాలని ఆకాంక్షిస్తూ..వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా కొర్కిశాల గ్రామ మాజీ సర్పంచ్ దానవేణి రాములు కుమారుడు జశ్వంత్ ఇటీవల హైద్రాబాదులో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. రాములు కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. మృతి చెందిన జశ్వంత్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం భూపలపల్లి జిల్లా అధ్యక్షులు (రిపోర్టర్)వేముల మహేందర్ గౌడ్,జర్నలిస్ట్ మాటూరి రవీందర్ గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి వండుగ నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అబ్జర్వర్‌గా భక్తు రాజ్‌కుమార్



కరీంనగర్ నవంబర్ 13 తెలంగాణ పత్రిక

70వ తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-14 బాలబాలికల రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కరీంనగర్ జిల్లా జెడ్పీహెచ్ఎస్ కేశవపట్నం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భక్తు రాజ్‌కు మార్ అబ్జర్వర్‌గా నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నవంబర్ 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే ఈ పోటీలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఉషారాణి అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణలో అబ్జర్వర్‌గా బాధ్యతలు నిర్వర్తించేందుకు అవకాశం కల్పించడం పట్ల భక్తు రాజ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను కరీంనగర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎల్ బన్సీలాల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, పేటటిఎస్ అధ్యక్ష కార్యదర్శి బాబు శ్రీనివాస్, అడేపు శ్రీనివాస్ టీజీ పేట అధ్యక్ష కార్యదర్శి అంతటి శంకరయ్య,చిరుత శ్రీనివాస్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి జి శ్రీను, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు ఎష్ట సంపత్ రావు,కొమురోజు కృష్ణ, అంతడుపుల శ్రీనివాస్, అనూప్ రెడ్డి,వీర్పాల్ రెడ్డి, మహేష్,శ్రీనివాస్,అశోక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్, ఉపాధ్యాయులు, అభినందించారు.

ఇటిక్యాలలో ఘనంగా జన జాతీయ గౌరవ దివస్



రాయికల్ మండల నవంబర్ 13(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఇటిక్యాల గ్రామంలోని నాలుగో అంగన్వాడీ కేంద్రంలో జనజాతీయ గౌరవ దివస్ ను పురస్పరించుకుని ఈసీసీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంల్లో నిర్వహంచే ప్రీ స్కూల్ కార్యక్రమాలు, వాటి ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలకు వివరించారు.ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రాఘవులు, సర్పంచ్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు సువర్ణ, బుజ్జమ్మ, సుజాత,అనురాధ,రమ్య, గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు పిల్లల తల్లలు పాల్గొన్నారు.

ఘనంగా బాల దినోత్సవం



రాయికల్ మండల నవంబర్ 13(తెలంగాణ పత్రిక):

రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో బాల దినోత్సవం పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలను విద్యార్థులే నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థుల ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా కృపాకర్ , సహా ప్రధానోపాధ్యాయురాలుగా, హర్షిని ఉపాధ్యాయులుగా వైష్ణవి, అంజలి,నవీన, రాహుల్, హోషవర్ధన్,హర్షిత్, ఆకృతి,నిషార్, సంజన, లోకేష్, సృజన, నేహా,శివకుమార్ వ్యవహరించారు.

ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన విద్యార్థులు

తానూర్:13నవంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని డిస్నవరీ పాఠశాలకు చెందిన నాలుగో తరగతి విద్యార్థులు శుక్రవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), బ్యాంకు, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాలను సందర్శించి ఆయా శాఖల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు నిర్వహించే విధులు, ప్రజలకు అందించే సేవలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి తెలుసుకున్నారు. కార్యాలయాల్లో జరిగే పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ అధికారులను పలు ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాఠ్యాంశాలతో పాటు సమాజం, ప్రభుత్వ పాలనపై అవగాహన పెంపొందించేందుకు ఈ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రాజు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

అఖండ జ్యోతి పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

-దక్షిణ భారతంలో అఖండ జ్యోతి వెలిగిస్తున్న మూడవ ఆలయం



పాలకుర్తి నవంబర్ 13(తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో ఈ నెల 24వ తేదీ మంగళవారం ధాత్రి కార్తీక పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ, అఖండ జ్యోతి దర్శనం, లక్షదీపోత్సవం, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించ నున్నారు.దక్షిణ భారతదేశంలో అఖండ జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మూడవ దేవస్థానంగా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ నెల 24న నిర్వహించే అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని శ్రీ శ్రీ శ్రీ స్వామి దుర్గానందపురి మహారాజ్ (మాజీ అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ పీఠం పీఠాధిపతి) చేతుల మీదుగా చేపట్టనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అఖండ జ్యోతి దర్శనం, లక్ష దీపోత్సవానికి సంబంధించిన ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెకు : ఎమ్మెల్యే గంగులకు వినతిపత్రం



కరీంనగర్ జిల్లా నవంబర్ 13 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ అసెంబ్లీ పరిధి మూడు మండలాల ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి ఆశా కార్యకర్తలు నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారు కేవలం రూ 18 వేల ఫిక్స్ వేతనం పనిచేయుట జరుగుతుంది కానీ మాకు పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించ కుంటే డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని ప్రకటించారు ఈరోజు కరీంనగర్లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గంగుల కమలాకర్ కు నోటీసులు అందించారు మా యొక్క డిమాండ్స్ రూ 50 లక్షల బీమా, రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని అసెంబ్లీలో ప్రస్తావించాలని ఆ సంఘ బాధ్యురాలు రజియా బేగం కోరారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న 5 ఇండ్ల నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంట్ అందజేత



కల్వకుర్తి నవంబర్ 13 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి నియోజకవర్గం, గుండూరు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న 5 ఇండ్ల నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా లిరాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో గుండ్లపల్లి తిరు పతయ్య తుమ్మల పరమేష్ పోతుగంటి వీరయ్య అన్వర్ పాషా యాదగిరి కు సిమెంటును అందజేయడం జరిగి ంది. ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్య క్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ నాయకులు కృష్ణయ్య ,నాగేంద్రం, లక్ష్మయ్య, రాజేందర్,శివ తదితరులు పాల్గొన్నారు.

సదర్ సంబరాలకు సిద్ధమవుతున్న యాదవులు : ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ జిల్లా నవంబర్ 13 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కరీంనగర్లో ఈ నెల 22న నిర్వహించనున్న సదరు సమ్మేళనానికి ఏర్పాట్లు ముమ్మాంమయ్యాయి నగరంలోని సర్కస్ గ్రౌండ్ మైదానంలో జరిగే ఉత్సవాల పోస్టర్ను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శుక్రవారం తన నివాసంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో చల్లా హరిశంకర్, కమిటీ చైర్మన్ రవి యాదవ్, ఐలేందర్ యాదవ్, ప్రసాద్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు

చెరువుల అభివృద్ధి నాణ్యత ప్రమాణాలతో ఉండాలి

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):

చెరువుల పరిరక్షణే ధ్యేయంగా భావితరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపటాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలియజేశారు. జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు అభివృద్ధి పనులను అమృత్ 2.0 పథకం కింద 3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు చింతకుంట చెరువు గ్రేవీ యార్డ్ మరియు పరిసర ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణిశ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పరిరక్షణ అభివృద్ధి పనుల ప్రణాళిక పరిసర ప్రాంతాల అభివృద్ధి తదితర అంశాలను పరిశీలించారు. చెరువుల సహజ స్వరూపాన్ని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ భావితరాలకు ఉపయోగపడేలా నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గాజంగి నంద





య్య ఈఈ ఖాన్ డిఈ వరుణ్ తహశీల్దార్ రామ్మోహన్ కౌన్సిలర్లు బొల్లారపు స్వప్నగిరిధర్ బడుగు పద్మరాజేందర్ దుమాల రాజ్ కుమార్ పిట్ట ధర్మరాజు జంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్ టీపీఓ శ్రీనివాస్ పట్టణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడి బురుజు భూమిపై విధించిన వీ.ఎల్టీని తక్షణమే రద్దు చేయాలి

-కోరుట్ల మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల

తెలంగాణ నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన గడి బురుజు భూమిపై మున్సిపాలిటీ విధించిన వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ (వివిఎల్ టి)ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లతో కలిసి కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత కు మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ గడి బురుజు భూమి పట్టణానికి సంబంధించిన విలువైన ప్రజా ఆస్తి అని చారిత్రకంగా ప్రజాపరంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని తెలిపారు. అటువంటి భూమిపై వీఎల్టీ విధించడం వల్ల ప్రజల్లో ఆందోళనలు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. వచ్చే మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఈ అంశాన్ని పెట్టి వీఎల్టీ రద్దీ చేయాలని ప్రత్యేకంగా కోరారు. గడి బురుజు భూమిని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఆ భూమి పై విధించిన వీఎల్టీని తక్షణమే రద్దు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. ప్రజా ఆస్తులను కాపాడటంతో పాటు ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని అధికారులు తక్షణమే స్పందించాలని ఎమ్మెల్యే సంజయ్ విజ్ఞప్తి చేశారు.



రాయికల్‌లో రోడ్డు ఆక్రమణ తొలగింపు

-ప్రజావాణి ఫిర్యాదుతో అధికారుల చర్యలు.

రాయికల్ మండల నవంబర్ 13(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు, ఇటిక్యాల రోడ్డుకు ఎదురుగా ఉన్న ప్రాంతంలో రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని అధికారులు తొలగించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదు మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ లీడర్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పాల్గొని రోడ్డు ఆక్రమణను తొలగించారు. ప్రభుత్వ రహదారులు, ప్రజా స్థలాలను ఎవరూ ఆక్రమించరాదని, మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ రహదారులు,





స్థలాలను ఆక్రమించే వారిపై తెలంగాణ మున్సిపాలిటీల చట్టం--2019 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తీన్మార్ మల్లన్నకు ప్రాణహాని కలిగించే కుట్రలను సహించేది లేదు.. రవి పటేల్

-మల్లన్నకు జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలి

-డీజీపీకి డిమాండ్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి

(తెలంగాణ పత్రిక) నవంబర్ 13

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపడుతున్న బీసీ రాజ్యాధికార పాదయాత్రకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు రాజకీయ శక్తులు ఆయనపై దాడులకు కుట్రలు చేస్తున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ తీవ్రంగా ఆరోపించారు. నేటి పాదయాత్ర సందర్భంగా తీన్మార్ మల్లన్న ప్రయాణిస్తున్న ఫార్చునర్ వాహనాన్ని లారీతో ఢీకొట్టే ప్రయత్నం జరిగిందనే వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో బెల్లి లలిత, మారోజు వీరన్న, సాంబశివుడు, ఎర్ర సత్యం వంటి ఎందరో ఉద్యమకారులు సామాజిక న్యాయం, తెలంగాణ హక్కుల కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. నేడు అదే తరహాలో బీసీల రాజ్యాధికారం కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్నకు ముప్పు కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. 51 రోజులుగా నిర్విరామంగా వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ బీసీల విద్య, వైద్యం, ఉద్యోగాలు, రాజకీయ వాటా, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న మల్లన్నను బెదిరింపులతో ఆపలేరని, ఈ ఉద్యమం ఇప్పటికే ప్రజల ఉద్యమంగా మారిందని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలారా! ఇకనైనా మేల్కొనండి. మన హక్కుల కోసం, మన భవిష్యత్తు తరాల కోసం పోరాడుతున్న నాయకులకు అండగా నిలవండి. మన విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ అధికార సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం. ఆధిపత్య రాజకీయాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టి సమాధానం చెబుదామని రవి పటేల్ పిలుపునిచ్చారు. ఈ ఘటనను తెలంగాణ సమాజం



తీవ్రంగా ఖండించాలని, రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలో ఇది ఒక బ్లాక్ డేగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ డీజీపీ వెంటనే స్పందించి తీన్మార్ మల్లన్నకు జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలని, ఆయన ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్నకు ఏదైనా హాని జరిగితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. బీసీ రాజ్యాధికార ఉద్యమాన్ని బెదిరింపులతో అణచివేయాలని చూస్తే సహించేది లేదు. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి కుట్ర వెనుక ఉన్న వారిని చట్టం ముందు నిలబెట్టాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరో భారీ బీసీ ఉద్యమానికి ఈ ఘటన కారణం కాకముందే ప్రభుత్వం మేల్కొని తగిన చర్యలు తీసుకోవాలని, బీసీ రాజ్యాధికార సాధన కోసం ప్రజలందరూ ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్, అధికార ప్రతినిధి మడే సంతోష్, కోశాధికారి జినుకల శ్రీను, జిల్లా కోఆర్డినేటర్ మోటపోతుల సమ్మయ్య, జిల్లా నాయకులు జిలకల అశోక్, గట్టు శ్రీకాంత్, రోడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం ముట్టడి జయప్రదం చేయండి

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 13:



సిరిసిల్ల పట్టణంలోని కొత్తచెరువు నాలాలను పునరుద్ధరించాలని పూర్వపు నాళాలను గుర్తించి చెరువు నీళ్లు యధావిధిగా పోయేటట్టు చర్యలు తీసుకోవాలని. అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలని. గత కొద్ది రోజులుగా చేస్తున్న ఆందోళనలో భాగంగా రేపు సిరిసిల్ల పురపాలక సంఘం కార్యాలయం ముట్టడి జరుగుతుంది ఇందులో శ్రీనగర్ కాలనీ శాంతినగర్ ప్రజల ఇబ్బందుల మీద అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన శ్రీనగర్ కాలనీ కచ్చా కాలువ రద్దు చేయాలని సర్వే నంబర్ 39 రోడ్డం నాలా ఓపెన్ చేసి గతంలో ఏ మాదిరిగా సహజ నాళాల ద్వారా కొత్తచెరువు నీరు పోతుందేనో అదేవిధంగా పోయేటట్టు చేయాలని చంద్రంపేట ఎక్స్ రోడ్ నుండి సిరిసిల్ల మొదటి బైపాస్ ను కలిపే రోడ్డు పనులు పూర్తి చేయాలని సర్వే నెంబర్ 71,72లలో విధించిన నిషేధం ఎత్తివేయాలని 22 ఏ పేదల ప్లాట్లలో ఎత్తివేయాలని మున్సిపాల్ కు లేఔట్ గా వదిలిన సుమారు పది గుంటల పైగా భూమిని స్వాధీనం చేసుకోవాలని రేపు ఉదయం 11 గంటలకు మున్సిపల్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చెప్పి ఏ ఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం నాయకులు కొండ శ్యామ్, ఆకన సత్తయ్య, బొల్లబత్తిని ఎల్లయ్య,గుజ్జ దేవదాసులు పిలుపునిచ్చినారు.

వికటించిన సిజేరియన్.. బాలింత మృతి





-అనాధలైన ముగ్గురు పిల్లలు.
-కాన్పు కోసం వస్తే.. శవమై తిరిగొచ్చింది! ఇంత ఘోరమా?
-వైద్యుల నిర్లక్ష్యమే బాలింత మృతి కి కారణమా?
-మెడికల్ ఫైల్ కూడా ఇవ్వకుండా.. కేవలం రిఫరల్ లెటర్ ఇచ్చి పంపించ్రు.
-ప్రభుత్వ వైద్యం మీద ప్రజలకు నమ్మకం పోతోంది.!

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ప్రసవం కోసం నవ్వుతూ వచ్చిన ఓ తల్లి.. ఇంటికి శవమై తిరిగొచ్చింది. ముగ్గురు చిన్న పిల్లలు.. ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు. చిన్న వయసులోనే తల్లిని కోల్పోయి అనాథలయ్యారు. ఇది వింటే ఎవరికైనా గుండె తరుక్కుపోతది.

ఏం జరిగింది? అనే (ది) కుటుంబ సభ్యులు చెప్పేది ఇది..

బుధవారంరాత్రి 8 :30 నిమిషలకు బాలింతను ప్రసవం కోసం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అదే రోజు రాత్రి 11 గంటలకు వైద్యులు సిజేరియన్ చేసింద్రు.కానీ ఆపరేషన్ సమయంలో లోపల నరం తెగి.. తీవ్ర రక్తస్రావం మొదలైందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నరు. అది గుర్తించినా సరైన వైద్యం చేయకుండా.. కేవలం రక్తం ఎక్కిస్తూ.. మరుసటి రోజు మధ్యాహ్నం 2 గంటల వరకు కాలయాపన చేసింద్రని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పరిస్థితి విషమించినంక.. కరీంనగర్ కి తరలించాలని నిర్ణయించింద్రు. కానీ కనీసం పూర్తి మెడికల్ ఫైల్స్ కూడా ఇవ్వకుండా.. కేవలం ఒక్క రిఫరల్ లెటర్ ఇచ్చి పంపించింద్రని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నరు. కరీంనగర్ లో నాలుగు యూనిట్ల రక్తం, ఆరు యూనిట్ల ప్లేట్లెట్స్ ఎక్కించి.. మళ్లీ ఆపరేషన్ చేసినా రక్తస్రావం ఆగలేదట. అక్కడి నుంచి వరంగల్ ఎం జి ఎం కి పంపించింద్రు.వరంగల్ లో కూడా పరిస్థితి మారలేదు. బయటి వైద్యుడిని రప్పించడానికి రూ. 5,500 ఖర్చు చేసినా ఫలితం లేకుండా పోయింది. తెల్లవారుజామున 2.40 గంటలకు చేర్పిస్తే.. ఉదయం 4.50 గంటలకు ఆ తల్లి తుదిశ్వాస విడిచింది.

వైద్యుల నిర్లక్ష్యమే మా బిడ్డ చావుకు కారణం

బీపీ తగ్గింది , మూత్ర విసర్జన ఆగిపోయిందని, కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని పెద్దపల్లి డాక్టర్లు తప్పించుకోవడానికె సాకులు చెబుతున్నరని బంధువులు ఆరోపిస్తున్నారు. ఇవన్నీ సమస్యలు ఉంటే మాకు చెప్పకుండా సిజేరియన్ ఎలా చేస్తారని నిలదీస్తున్నారు. కనీస పరీక్షలు లేకుండా సిజేరియన్ చేయరు కదా.. ఆ సమయంలో నిజంగా సమస్యలు ఉంటే మాకెందుకు చెప్పలేదు అంటూ బంధువులు ప్రశ్నిస్తున్నారు.బాధ్యులైన వైద్యులను వెంటనే సస్పెండ్ చేయాలి.. మాకు న్యాయం చేయాలి" అంటూ మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు.

ఈ ఘటనపై ఆస్పత్రి తప్పిదమేమీ లేదంటున్న సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

ఆమె మూడో కాన్పు కోసం వచ్చింది. తీవ్రమైన హైబీపీతో అత్యవసర పరిస్థితిలో చేరింది. వెంటనే ఆపరేషన్ చేసాం. ఆపరేషన్ తర్వాత బీపీ తగ్గింది మూత్ర విసర్జన ఆగిపోయింది. కిడ్నీలు ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉండడంతో కరీంనగర్ మాత శిశు ఆసుపత్రికి రిఫర్ చేసాం. అక్కడ కూడా మూత్రం రాకపోవడంతో వరంగల్ ఎంజీఎం కి పంపించాం అని వివరణ ఇచ్చారు. ఆసుపత్రి తప్పిదమేమీ లేదు. విచారణ జరిపిస్తాం. నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం అని చెప్పారు.

అసలు నిజం ఏంది?

ఒక పక్క కుటుంబ సభ్యుల ఆరోపణలు.. నరం తెగింది.

రక్తం కారింది. కాలయాపన చేసిన వైద్యులు ఫైల్స్ ఇవ్వలేదు అంటున్న వైనం



ఇంకో పక్క వైద్యుల వివరణ.. హైబీపీ.. కిడ్నీ ఫెయిల్.. మేం సకాలంలోనే స్పందించి ఆపరేషన్ చేసినం.

ఈ రెండింటిలో నిజం ఏదో తేలాలి

నిష్పక్షపాత విచారణ జరగాల్సిందే!

బదిలీపై వెళ్లాల్సిన సూపరింటెండెంట్ ను.. అధికార బలంతో తిరిగి ఇక్కడే పోస్టింగ్ ఇప్పించి.. గణనీయ సేవలు చేస్తున్నట్టు మీడియా ద్వారా విపరీత ప్రచారం కల్పించారు కదా!మరి అంత గొప్ప సేవలు జరుగుతుంటే.. ప్రభుత్వాసుపత్రిలో భారీ భవనాలు కట్టినా.. పేదలకు అత్యవసర వైద్యం ఎందుకు అందడం లేదు? ఒక గర్భిణి ప్రాణం ఎందుకు పోయిందని బాధితుల ఆరోపణలు?

ప్రభుత్వ వైద్యం మీద పేదోడికి ఉన్న నమ్మకం పోతే.. ఇంకెవరిని నమ్మాలి?

ముగ్గురు పిల్లలకు తల్లి లేదు. ఈ పాపం ఎవరిది? కలెక్టర్ వెంటనే స్పందించి.. నిష్పక్షపాత విచారణ జరిపించాలి.

ప్రభుత్వహాస్పిటల్ లో వసూళ్ల పర్వం

పేరుకు మాత్రం ఎవరూ డబ్బులు ఇవ్వొద్దు. అనే బోర్డ్ కొటేషన్

తుంగలో తొక్కుతున్న నియమనిబంధనలు

మొట్ట మొదటగా సాక్షాత్తు సీసీ కెమెరాల సాక్షిగా ఆపరేషన్ తియేటర్ వద్ద మొదలయితది.!తదువరి డెలివరీ కోసం వచ్చిన రోగి సంబందించిన భర్త గాని బంధువులు గాని బిడ్డ పుట్టగానే చూడాలనే తొందర ఎవరికైనా ఉంటుంది.కాని సిబ్బంది అదే అదునుగా తీసుకొని డబ్బులు వసూలు చేస్తున్నా దందా మనీ ఇస్తేనే బిడ్డను చూపిస్తామంటూ అదోరకమైన దందా అడుగుతున్నారని బాధితులు వాపోతున్నారు. డబ్బులు లేవు అంటున్నా వినడం లేదంటున్నారు. ఆసుపత్రిలో అడుగడుగునా పైసలు ముట్టజేపనిదే పని అవ్వడం లేదు .ఆసుపత్రికి వస్తే చాలు ఉచితం అనేది పక్కన పెడితే పైసలతో సతమవుతున్నామంటూ బాధితుల ఆరోపణలు హాస్పిటల్ గేటు ఎంట్రన్స్ దగ్గర నుంచి మొదలు పెడితే వాష్ రూమ్ వరకు డబ్బులు చెల్లిస్తున్నామని బాధితులు తెలిపారు.ఉదాహరణ రోగికి మూత్రం పైపు పెట్టాలన్న తీయాలన్న పైసలే ఒకవేల పైసలు లేవని బాధితులు చెబితే ఎందుకు వచ్చారని సిబ్బంది ప్రశ్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

డ్రగ్స్ రహిత పెద్దపల్లి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-సీపీ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ పోలీసుల ఆధ్వర్యంలో, పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్‌లో నిషా ముక్త్ భారత్, ఆపరేషన్ పరివర్తన కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు, యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ...పోలీస్ శాఖ సూచనలు, విజ్ఞప్తులను శ్రద్ధగా ఆలకించేందుకు కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ముందుగా ధన్యవాదాలు తెలిపారు.ప్రిన్సిపాల్ తమ వ్యక్తిగత జీవిత అనుభవాలను ఉదాహరణలుగా వివరిస్తూ విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వం అందించడం అభినందనీయమని అన్నారు. సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నవారు, సమాజంపై ప్రభావం చూపగలిగిన వ్యక్తులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు విద్యార్థులకు రోల్ మోడల్స్‌గా నిలిచి వారిని సరైన మార్గంలో నడిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు,ఎస్ఐ రాజశేఖర్,రూరల్ ఎస్ఐ మధుకర్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించినవెల్జాల్ గ్రామ నాయకులు



కల్వకుర్తి నవంబర్ 13 తెలంగాణ పత్రిక

ఊరుకొండ మండలం జరగబోయిన్ పల్లి గ్రామ వాస్తవ్యులు ఎలగొండ మంజుల భగవాన్ రెడ్డి దంపతుల ఏకైక కుమార్తె వివాహం కల్వకుర్తి తోడేటి చెన్నారెడ్డి గార్డెన్లో జరిగిన వివాహంలో పాల్గొని నూతన వధూవరులు ప్రవళిక మహేశ్వర్ రెడ్డి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు వెల్జాల్ గ్రామ నాయకులు ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, నాయకులు పి అశోక్ బాబు, జి శ్రీరాములు, ఏ.సాయి కుమార్ గౌడ్, వరుణ్, మహేష్, ఆఫ్తాబ్ తదితరులు పాల్గొన్నారు...

ఘనంగా జన జాతీయ దివస్



రాయికల్ మండల నవంబర్ 13(తెలంగాణ పత్రిక):

జన జాతీయ దివస్ గిరిజన సాంస్కృతిక సందర్భంగా రాయికల్ పట్టణంలోని కేశవ నగర్ గల తొమ్మిదవ అంగన్వాడి కేంద్రంలో జన జాతీయ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మూడు సంవత్సరాల పిల్లలకి అక్షరాభ్యాసం చేయించి మరియు ముందస్తుగా చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ దీకుండా ఉమాదేవి, మిట్టపల్లి పద్మ,ఉప్పుల రమాదేవి, అమ్మలు స్వరూప, కమల, ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో జిల్లా ఉప వైద్యాధికారి ఆకస్మిక తనిఖీలు

-గర్భస్థ శిశు లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
-డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి

జగిత్యాల, నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను బుధవారం జిల్లా ఉప వైద్యాధికారి మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (1994) ప్రకారం గర్భస్థ శిశువు ఆడ లేదా మగ అని నిర్ధారించి వెల్లడించడం చట్ట రీత్యా నేర మని స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్లలో వినియోగిస్తున్న అల్ట్రాసౌండ్ యంత్రాలు వైద్యుల అర్హత ధ్రువీకరణ పత్రాలు సంబంధిత అధికారులు మంజూ



రు చేసిన అనుమతులు దరఖాస్తుల ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ప్రతి నెల 5వ తేదీ లోపు ఫారం–ఎఫ్ వివరాలను సంబంధిత పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఫారం–ఎఫ్ వివరాలు ఆఫ్‌లైన్ రికార్డుల్లోని వివరాలు ఒకే విధంగా ఉండాలని సూచించారు. స్కానింగ్ సెంటర్లలో పేషెంట్లకు స్పష్టంగా కనిపించే విధంగా “ఇక్కడ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేయబడదు. లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిక బోర్డులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. చట్ట నిబంధనలను ఉల్లంఘించి గర్భస్థ శిశు లింగ నిర్ధారణకు పాల్పడిన వారిపై జరిమానాతో పాటు చట్టప్రకారం జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. లింగ నిర్ధారణను ప్రోత్సహించే వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిబంధనలు ఉల్లంఘించిన వైద్యుల వైద్య రిజిస్ట్రేషన్ రద్దుకు సైతం చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ తనిఖీల్లో ఇన్‌చార్జి డెమో ఏనుగంటి రాజేశం జూనియర్ అసిస్టెంట్ వి. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

-కార్తీక శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు

వేములవాడ,నవంబర్,13,తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర కార్తీక మాసం ప్రారంభం కావడంతో పాటు శుక్రవారం కలిసి రావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.?ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన అభిషేకాలు, అన్నపూజలు, కుంకుమ పూజ, చండీ హోమం, నిత్య



కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చన తదితర ఆర్జిత సేవలలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే గండ దీపంలో నూనె పోసి మొక్కులు చెల్లించుకున్నారు.?కార్తీక మాస విశిష్టతను పురస్కరించుకుని భక్తులు ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించి,



అర్చకులకు దీపదానం చేశారు. ఆలయ ప్రాంగణంలోని నాగదేవత విగ్రహాలకు భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి హారతులు సమర్పించారు.?దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం తలకొండపల్లి మండల కాంగ్రెస్‌అధ్యక్షులు లింగారావు పల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

-ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కా సి రెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి నవంబర్ 13 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు విజ్ఞప్తి రేపు అనగా 14-11-2026 శనివారం రోజున ఉదయం 11:00 గంటలకు ఆమనగల్ పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించనున్న నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపాలిటీతో పాటు నాలుగు మండలాలకు చెందిన మొత్తం 2,500 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేయనున్నారు. మండలాల వారీగా పింఛన్ల వివరాలు:- ఆమనగల్ మున్సిపాలిటీ 222 మంది- ఆమనగల్ మండలం 195 మంది కడ్తాల్ మండలం 553 మంది మాడ్గుల మండలం 911 మంది తలకొండపల్లి మండలం 619 మంది

మొత్తం 2,500 మంది లబ్ధిదారులు.

కావున తలకొండపల్లి మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి.

ఎస్ బి ఐ ఏటీఎం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

-పలు రాష్ట్రాల్లో ఏటీఎంలే లక్ష్యంగా వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా.
-రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు.
-వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి.



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధిని తెలంగాణ పత్రిక నవంబర్ 13

ఈసందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ. తెల్లవారుజామున ఎల్లారెడ్డిపేటలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో ఉన్న ఎస్ బి ఐ ఏటీఎం లోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి, ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.6,06,100 నగదును చోరీ చేయడంతో పాటు ఏటీఎం యంత్రాన్ని సైతం ఎత్తుకెళ్లారు.ఈఘటనపై హిటాచీ పేమెంట్స్ సర్వీసెస్ కంపెనీ ఛానల్ మేనేజర్ దాడిగల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాడం జరిగింది.దర్యాప్తులో భాగంగా పోలీసులు సీసీటీవి ఫుటేజ్, సాంకేతిక ఇతర శాస్త్రీయ ఆధారాల ఆధారంగా నిందితులను రాజస్థాన్ కి.చెందిన A1.బహదూర్ చౌకీదార్ ప్రతబరామ్ బవారీ , ూ2.గోపాల్ తేజారామ్ బవారీ లుగా గుర్తించి వారిని అదుపులోకి అరెస్ట్ చేసి విచారించగా గతంలో రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో పలు ఏటీఎం చోరీలకు పాల్పడినట్లు విచారణలో తెలాగా నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.ఈకేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిం చారు. ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి ఏటీఎం కేంద్రాలు, బ్యాంకులు మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసులకు సమాచారం అందించాలి. నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ కల్పించాలి

-టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షులు కొండూరు రవీందర్,

ముధోల్:13నవంబర్(తెలంగాణ పత్రిక)

వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో వందశాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ స్టేట్ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలి స్ట్ (టీయూడబ్ల్యూజే, ఐజేయూ)నిర్మల్ జిల్లా అ ధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం నిర్మల్ జి ల్లా కేంద్రంలో నిర్వహించిన యూనియన్ జిల్లా కార్య వర్గ సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా జారీ చేసిన ఆదే శాలను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత



ఉత్తర్వులను వెంటనే అమ లు చేసి జర్నలిస్టుల పిల్లల కు 100 శాతం ఫీజు రాయి తీ కల్పించాలని కోరారు. ఈ విషయంలో మరోసారి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయ నున్నట్లు తెలిపారు. విద్యా హక్కు చట్టం అమలు చేస్తు న్నామని చెప్పుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యాలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ వి షయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదేశాలను గౌర వించి జర్నలిస్టుల కుటుం బాలకు న్యాయం చేయాల ని సూచించారు. ఈ నెల 20వ తేదీన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నిర్మల్ జిల్లా మ హాసభలు నిర్వహించను న్నట్లు వెల్లడించారు. ఈ మహాసభలను విజయవం తం చేసేందుకు జర్నలిస్టు లు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలి స్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయా లని డిమాండ్ చేశారు. జర్న లిస్టుల సమస్యల పరిష్కా రానికి యూనియన్ నిరంత రం కృషి చేస్తుందని పేర్కొ న్నారు.ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు గాండ్ల రాజశేఖర్, జిల్లా కోశాధికారి వీ. ప్రశాంత్, సామాజిక మాధ్య మాల విభాగం కన్వీనర్ యోగేష్, జిల్లా ఉపాధ్య క్షులు గుమ్ముల అశోక్, వేణుగోపాల్, తక్కల రవీం దర్, జిల్లా సంయుక్త కార్యద ర్శి హనుమాన్లు, జిల్లా కార్య వర్గ సభ్యులు బోయిన్ పల్లి రవి కుమార్, పూర్ణచంద్, షిండే మహేష్, డీఎస్ మ ధు, ప్రసాద్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై దాడి-బీసీ జాతిపై దాడిగా భావిస్తున్నాం

-బీసీల ఎదుగుదలను ఓర్వలేకనే హత్యా కుట్ర.
-బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,వడ్లకొండ వేణుగోపాల్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) నవంబర్ 13

బీసీ రాజ్యాధికార యాత్రతో రాష్ట్ర వ్యాప్తంగా బీసీలను చైతన్యం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కారుపై జరిగిన లారీ దాడిని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...తీన్మార్ మల్లన్న కారును లారీతో ఢీకొట్టిన తీరు చూస్తే అది ప్రమాదం కాదు, పక్కా ప్రణాళికతో చేసిన హత్యాయత్నం అని స్పష్టంగా తెలుస్తోందన్నారు. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఆయన కారులో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, కారు నుజ్జునుజ్జు అయిన ఫోటో చూస్తేనే కుట్ర ఎంత పెద్దదో అర్థమవుతుందన్నారు. కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని ని ఆవేదన వ్యక్తం చేశారు.



బీసీలు ఎదుగుతుంటే ఓర్వలేకపోతున్నారు

"రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలు ఇప్పుడిప్పుడే రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుతున్నారని, బీసీ రాజ్యాధికారం కోసం గ్రామ గ్రామాన తిరుగుతూ మల్లన్న బీసీలను ఏకం చేస్తున్నారని, బీసీల ఈ ఎదుగుదల, ఐక్యతను చూసి ఓర్వలేని ఆధిపత్య శక్తులే ఈ దాడికి పాల్పడ్డాయన్నారు. బీసీలు ఎప్పటికీ తమ కాళ్ల దగ్గర ఉండాలని కోరుకునే భావజాలమే ఈ కుట్ర వెనుక ఉంది" అని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆరోపించారు. గతంలో బీసీల కోసం పోరాడిన బెల్లి లలిత, మారోజు వీరన్న లాంటి నేతలను కూడా ఇదే విధంగా అంతమొందించారని, ఇప్పుడు మల్లన్న విషయంలో కూడా అదే పునరావృతం చేయాలని చూస్తున్నారా అనే అనుమానం బీసీ సమాజంలో వ్యక్తమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వానికి డిమాండ్:

ఈ ఘటనను పోలీసులు సాధారణ యాక్సిడెంట్ గా కాకుండా, హత్యాయత్నం కోణంలో విచారించాలని, లారీ డ్రైవర్ వెనుక ఉన్న సూత్రధారులను బయటకు తీయాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వం తక్షణమే భద్రత కల్పించాలని, లేని పక్షంలో ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు.

శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతులకు మెరుగైన ఆదాయం



-రైతులకు నేల సారాన్ని బట్టి పంటల సాగుపై అవగాహన కల్పించాలి
-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, నవంబర్, 13, తెలంగాణ పత్రిక.

శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్ పేర్కొన్నారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి



మండలం మూడపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల యం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వేములవాడ, బాబు జగ్జీవన్ రామ్ సిరిసిల్ల, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల పొలాస వారి ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు..ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను ఆది శ్రీనివాస్ సందర్శించి, వాటిలో ప్రదర్శించిన ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాగు విధానాలు, పంటల మార్పిడి, నేల సార పరీక్షలు, రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞాన ంపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

సోదా కంపెనీలో కార్మిక చట్టాలను అమలు చేయాలి

-కార్మికుల ఆందోళనకు ఐఎఫ్‌టీయూ సంపూర్ణ మద్దతు
-సమస్యలు పరిష్కరించకుంటే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు : ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏ. వెంకన్న హెచ్చరిక

రుద్రంపూర్, నవంబర్ 12: తెలంగాణ పత్రిక

సింగరేణి పరిధిలోని వీకేసీఎం ఓపెన్‌కాస్ట్‌లో సోదా కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కులు, సౌకర్యాలను తక్షణమే అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏ. వెంకన్న డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు, బోనస్, అదనపు పనికి తగిన వేతనం, చట్టబద్ధమైన సెలవులు, పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు, పరిశుభ్రమైన భోజనం, విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కార్మికులు చేపట్టిన ధర్నా, ఆందోళనలకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గురువారం వీకేసీఎం ఓపెన్‌కాస్ట్‌లోని సోదా కంపెనీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన వెంకన్న, ఆందోళన చేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్లు శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. తమ లాభాల కోసం కార్మికుల ప్రాణాలను పణంగా పెడుతూ కనీస రక్షణ చర్యలు కూడా చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని, వారి కుటుంబాలు అనాథలుగా మిగులుతున్నాయని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సోదా కంపెనీలో 15 నెలలకు పైగా పనిచేస్తున్న కార్మికులకు బోనస్ చెల్లించకపోవడం, కనీస వేతనాలు ఇవ్వకపోవడం, అదనపు పనికి తగిన వేతనం చెల్లించకపోవడం, చట్టబద్ధమైన సెలవులు, ఇతర సౌకర్యాలు కల్పించకపోవడం



దారుణమన్నారు. కార్మికులను బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం, వేధింపులకు పాల్పడటం మానుకోవాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు. కనీసం నాణ్యమైన భోజనం, విశ్రాంతి సౌకర్యాలు కల్పించకపోవడం యాజమాన్య నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సింగరేణి యాజమాన్యం, కేంద్ర కార్మిక శాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని సోదా కంపెనీలో కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులను ఐక్యం చేసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కార్మికుల పోరాటానికి కాంగ్రెస్ నాయకుల మద్దతు

కార్మికుల ఆందోళనకు మద్దతుగా చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అచ్చా నాగరాజు తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మార్షల్ శ్రీను, భూక్య మోహన్, జట్టి మోహన్, బూరుగు సతీష్, ఎం. సంజీవ్, జి. వెంకటేశ్వర్ రావు, విజయ్, నాగయ్య, ప్రమోద్, బాచి, కోటేష్, రఘు, పి.ఎల్. సురేష్, హైమద్ పాషా, బాజీ, మల్లికార్జున్, రవి, రామ్చందర్, రవి గౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఇట్లు: వీకేసీఎం కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని ఆలయం, మసీదు, చర్చ్ లలో ప్రత్యేక ప్రార్థనలు







వేములవాడ, నవంబర్, 13, తెలంగాణ పత్రిక.

వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాలికి గాయం కావడంతో ఆయన త్వరగా కోలుకోవాలని కోరుతూ వేములవాడలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, మసీదులో ప్రార్థనలు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ. ఆది శ్రీనివాస్ కి కాలికి గాయం కావడం ఎంతో బాధాకరం. వారు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.మతాలు వేరైనా మా ప్రార్థన ఒక్కటే. దేవుడు ఒక్కడే, మనందరి ఆకాంక్ష ఒక్కటే. ఆయన త్వరగా కోలుకొని మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో పాల్గొనాలని అన్ని మతాల ప్రార్థనా మందిరాల్లో ప్రార్థనలు చేశాము" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, రూరల్ మండల యూత్ అధ్యక్షుడు రోమల ప్రవీణ్, జిల్లా జనరల్ సెక్రెటరీ సందెల శశి కుమార్, అర్బన్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, చందుర్తి ఉపాధ్యక్షుడు ఆదిత్య రెడ్డి, అర్బన్ కోఆర్డినేటర్ కాసర్ల భాస్కర్, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, అశోక్, జాన్, మధు తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించాలి





-గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎం. రాజేందర్ అవగాహన

కొత్తగూడెం, నవంబర్ 13: తెలంగాణ పత్రిక

బాలల భద్రత, హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. జాతీయ బాలల దినోత్సవం, 'సురక్షిత బచపన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం మండలంలోని కూలీలైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, న్యూ గొల్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై వ్యక్తిగత భద్రత, మంచి స్పర్శ--చెడు స్పర్శపై సులభమైన ఉదాహరణలతో అవగాహన కల్పించారు. తమకు ఇబ్బందికరంగా, అసౌకర్యంగా అనిపించే స్పర్శ ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని విద్యార్థులకు వివరించారు. బాలలపై జరిగే వేధింపులను అరికట్టడంతో పాటు వారి హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. చిన్నతనం నుంచే పిల్లలకు వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, అప్రమత్తత పెంపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ న్యాయ రక్షణ న్యాయవాది ఎం. పావని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, శ్రావణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి రక్త పరీక్షల యంత్రాల వితరణ

(తెలంగాణ పత్రిక)12/11/26 జోగులాంబ

గద్వాల జిల్లా ప్రతినిధి

గ్లోబిన్ ఇండస్ట్రీస్, ఎస్ఏఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం అలంపూర్ చౌరస్తాలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, గర్భిణులకు రక్త పరీక్షల నివేదికలు సకాలంలో అందించాలనే లక్ష్యంతో గ్లోబిన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఏఆర్ ఫౌండేషన్ ద్వారా రక్త పరీక్షల నమూనాల సేకరణకు అవసరమైన యంత్రాలను విరాళంగా అందజేశారు. మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ శుక్రవారం ఈ యంత్రాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎస్.ఎస్.దీపక్ ప్రజ్ఞ మాట్లాడుతూ...

గతంలో బీపీ, షుగర్, మూత్ర పరీక్షలతో పాటు గర్భిణులకు అవసరమైన రక్త పరీక్షల నమూనాలను గద్వాల జిల్లా కేంద్రానికి పంపించాల్సి వచ్చేదని, పరీక్షల నివేదికల కోసం మరుసటి రోజు వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదని తెలిపారు. దీంతో రోగులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని పేర్కొన్నారు. ప్రస్తుతం అలంపూర్ 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలోనే రక్త పరీక్షల నమూనాల సేకరణకు, పరీక్షలకు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు పొందే వారికి, గర్భిణులకు సకాలంలో పరీక్షల నివేదికలు అందేందుకు ఈ సదుపాయం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. బిప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి లేదా మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ దృష్టికి తీసుకురావాలని, ఎస్ఏఆర్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా డీసీసీ వైస్ చైర్మన్ మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు అడ్డాకుల రాము, గోపాలు, బైరాపురం రమణ, పుటాన్ దొడ్డి పిఎసిఎస్ చైర్మన్ మధు నాయుడు, క్యాతూర్ పిఎసిఎస్ చైర్మన్ నరసింహ, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు నరసింహ, అలంపూర్, ఉండవల్లి మండలాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలి

-రైతులను ఆదుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కలెక్టరేట్ ముట్టడిస్తాం -- పాశం భాస్కర్

-వలిగొండలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రైతు ధర్నా

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం । నవంబర్ 13

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో గురువారం రైతుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాశం భాస్కర్ మాట్లాడుతూ.. మండలానికి ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించకపోవడం విచారకరమన్నారు. అన్ని కేంద్రాల్లో నామమాత్రంగా కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్లు కట్ చేసి ప్రారంభోత్సవాలు నిర్వహించారే తప్ప ధాన్యం కొనుగోళ్లు మాత్రం చేపట్టలేదని విమర్శించారు. దీంతో రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు, మధ్య దళారులకు తక్కువ ధరలకు విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా రైతులను సమీకరించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కందుల తానీషా గౌడ్, జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసింహ, రాచకొండ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మైసోల్ల రామనర్స్, కనతాల అశోక్ రెడ్డి, జిల్లా నాయకులు బందారపు రాములు, సీలోజు శ్రీరాములు, బచ్చు శ్రీనివాస్, మైసోల్ల మత్స్యగిరి, ఎలిమినేటి వెంకటేష్, స్థానిక వార్డు సభ్యుడు దంతూరి అరుణ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు అమరేందర్, నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల కార్యదర్శులు శ్రీనివాస్, మహేష్, బీజేపీ మండల నాయకులు జనార్దన్ రెడ్డి, పద్మారెడ్డి, చిన్న మచ్చ గిరి, రామచంద్రం, వెంకటేష్, లింగస్వామి, శ్రీధర్, కృష్ణ, లక్ష్మయ్య, మురళి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



షిరిడి సాయి సేవా సంస్థ ఔదార్యం

-ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలకు ఆటవస్తువులు బహుకాలము



పాలకుర్తి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):



షిరిడి సాయి సేవా ట్రస్టు వరంగల్ వారు బ్రహ్మదేవర లలిత అండ్ సభ్యులు పాలకుర్తి ఎంపీపీ ఎస్ పాఠశాలకు 60 వేల విలువ గల ఊయల, జారుడుబల్ల, రెయిన్బో లాడర్ ను సంస్థ 13వ వార్షికోత్సవం సందర్భంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య, పాలకుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి హాజరై వారు మాట్లాడుతూ.. కేవలం 70 మంది మహిళలతో నడుస్తున్నటువంటి సేవా సంస్థకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ అధ్యక్షతన ఏ ఏ పీ ఎస్ చైర్మన్ శ్రీలత విద్యార్థుల తల్లిదండ్రులు ఇట్టి సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు చిదురాల శ్రీనివాస్ పాఠశాలవిద్యార్థులు ,ఉపాధ్యాయ బృందం షిరిడి సాయి సేవా ట్రస్టు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ జడ్పీటీసీ పత్తి ప్రభాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక)నవంబర్, 13

జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ పత్తి ప్రభాకర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , రేగొండ పీసీసీ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు తదితరులు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు వెళ్తున్న విద్యార్థినీలు

-బస్ టికెట్స్ కి డబ్బులు ఇవ్వని పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఫ్ సెక్రటరీ

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు వెళ్లే విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు లేదా బస్ ఛార్జీలు విద్యాశాఖ నిబంధనల ప్రకారం మంజూరు చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ రూల్స్ కివ్యతిరేకం గా విరుద్ధంగా జరిగింది

స్థానిక విద్యార్థినిలు తెలిపిన వివరాల ప్రకారం

70వ ఎజిఎఫ్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు వెళ్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకి సంబంధించిన క్రీడాకారులు వెళ్లడానికి బస్సు చార్జీలు కూడా ఇవ్వకుండా క్రీడాకారులనే డబ్బులు పెట్టుకోమని చెప్పడం వెనుక అంతర్యం ఏమిటి ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించండి అని చెబుతుంటే మరోవైపు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లేందుకు బస్సు చార్జీలు సైతం ఇవ్వకుండా క్రీడాకారులను పెట్టుకోమనడం ఆలోచించాల్సిన విషయం సొంత డబ్బులతో బస్ టికెట్లు కొనుగోలు చేయాల్సి వస్తే, ఆ ఒరిజినల్ బస్ టికెట్లను తప్పకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలి. పోటీలు ముగిసిన తర్వాత వీటిని అధికారులకు సమర్పించి డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉంటుంది దీనిపై సంబంధిత డీఈవో ఎస్ జి ఎఫ్ సెక్రటరీలు బాధ్యత వహించి ఆ క్రీడాకారులకు బస్సు ఛార్జి కల్పించి వారిని టోర్నమెంట్ కు వెళ్లే విధంగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఒకవేళ అధికారుల నిర్లక్ష్యం లేదా నిధుల కొరత వల్ల విద్యార్థులకు బస్ టికెట్ డబ్బులు ఇవ్వకపోతే, నిధులు ఆలస్యంగా విడుదలైతే, టికెట్లు భద్రపరిస్తే తర్వాత రీయింబర్స్‌మెంట్ ద్వారా డబ్బులు ఇస్తారా లేదా అనేది(?) కనీసం సంబంధిత అధికారులకి తెలియపర్చావలసిన అవసరం ఎంతయినా ఉంది

16న పిల్లల కోసం ప్రత్యేక ప్రజావాణి

(తెలంగాణ పత్రిక)12/11/16



బాలల వారోత్సవాలలో భాగంగా గద్వాల ఐడిఓసి మీటింగ్ హాల్ నందు ఈ నెల16న సాధారణ ప్రజావాణితో పాటు పిల్లల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం మరియు బాలల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలలు తమకు ఎదురవుతున్న సమస్యలు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, వివక్ష, బాలల రక్షణ, బాల కార్మికులు, బాల్య వివాహాలు, పాఠశాలల్లో ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై తమ ఫిర్యాదులు, వినతులను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని తెలిపారు. బాలల సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటిని పరిష్కరిం చేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున జోగుళాంబ గద్వాల జిల్లాలోని 18 సంవత్సరాల లోపు బాలలు స్వయంగా గాని, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు బాలల సంక్షేమం కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సహాయంతో గాని తమ యొక్క ఫిర్యాదులను సమర్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలోనే మద్దతు ధర

-అష్ట సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్



ముధోల్:13నవంబర్(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని అష్ట సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అష్ట గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ చేతుల మీదువ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందన్నారు. రైతులు వరి ధాన్యాన్ని దళారీలకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని అన్నారు.ఏ గ్రేడ్ క్వింటాల్ వరి ధాన్యానికి 2461, ది గ్రేడ్ ధాన్యానికి 2441 మద్దతు ధరప్రకటించిందన్నారు.సన్న రకం ధాన్యానికి క్వింటాల్ రూ. 500 అదనంగా చెల్లిస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సావిత్ర కోటయ్య, మహిళా సమైక్య అధ్యక్షులు జైశీల, దేవు బాయ్, వీవో శ్రీలత, సీసీ గంగారెడ్డి, విడిసి సభ్యులు అజయ్ రెడ్డి, శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే చేయుత

-ఎల్వోసీ ద్వారా రూ.5లక్షలు మంజూరు



హైదరాబాద్, నవంబర్ 13(జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక) :

జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని బోరబండ, అనంతయ్య బస్తీ, ఇందిరానగర్‌కు చెందిన డి. సుబ్రహ్మణ్యం రాజుకు వైద్య చికిత్స నిమిత్తం (ఎల్.ఓ.సీ) ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడి వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, ఎమ్మెల్యే అభ్యర్థనపై స్పందించిన ముఖ్యమంత్రి రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరు చేశారు. ఈ ఆర్థిక సాయంతో బాధితుడికి నిమ్స్ ఆసుపత్రిలో అవసరమైన వైద్య చికిత్స అందించనున్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, మెరుగైన వైద్యం అందించేందుకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

నేర నియంత్రణ శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

-రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి

-విధుల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి రివార్డులు ప్రశంసా పత్రాలు

జగిత్యాల, నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):





సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో డీఎస్పీలు సీఐలు ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాల పరిస్థితి వాటి దర్యాప్తు పురోగతి పెండింగ్ కేసులు చార్జ్‌షీట్లు నేర నియంత్రణ చర్యలు శాంతిభద్రతల నిర్వహణ సైబర్ నేరాలు మహిళలు చిన్నారుల భద్రత తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ విచారణా వ్యవస్థను వేగవంతం చేయడం పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం ప్రతి కేసు విచారణ నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అప్‌డేషన్ పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో కన్విక్షన్ రేట్ పెంచేలా కృషి చేయాలి అన్నారు. మహిళా భద్రత మత్తుపదార్థాల నివారణ చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రతి స్టేషన్‌లో విజబుల్ పోలీసింగ్ పెంచాలని ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పనిచేయాలని సూచించారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణ విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను ఒక్కొక్కటిగా పరిశీలించి వాటి అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం రహత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ పథకం అమలులో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విధుల్లో ప్రతిభ కనబరుస్తూ ఫంక్షనల్ వర్టికల్స్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న సిబ్బందిని నేరస్తులకు శిక్ష పడేలా కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు చేసి కోర్టుల్లో నేర నిర్ధారణకు కృషి చేస్తున్న పోలీసు సిబ్బందిని గుర్తించి రివార్డులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చేతన్ నితిన్ డిఎస్పీలు పురుషోత్తం రెడ్డి రాములు రవి కుమార్ ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్ రాంనరసింహారెడ్డి సుధాకర్ సురేష్ బాబు శ్రీనివాస్ తిరుపతి కరుణాకర్ రాజ్ కుమార్ వేణు సైదులు ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమాలను పరిశీలనా



-జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రసాద్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 13:





జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం., తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రసాద్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల, తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను. పి హెచ్ సి ఎస్ సందర్శించి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలు, ప్రతిరోజూ నిర్వహించే ఔట్ పేషెంట్ ఓ పి డి సేవలు, ఆరోగ్య మరియు వెల్‌నెస్ కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలతో పాటు సంబంధిత రిపోర్టులు, రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో సమావేశమై ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎదురవుతున్న సమస్యలు, ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు,నివేదికల నమోదు, ఇతర పరిపాలనా క్షేత్రస్థాయి సమస్యలపై సిబ్బందితో చర్చించారు. సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను నిరంతరాయంగా అందించాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా ప్రజలకు అందించే ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామకృష్ణ, తంగళ్లపల్లి వైద్యాధికారి డాక్టర్ స్నేహ, నేరెళ్ల వైద్యాధికారి డాక్టర్ చంద్రిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హెచ్ ఓ సత్యనారాయణ, డిపిఓ ఎన్ హెచ్ ఎంఉమా, ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.

వసతీగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి



-విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

-వసతీగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

తెలంగాణ పత్రిక -- భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13:



వసతీగృహాల్లో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం బూర్గంపాడు మండలం లక్ష్మీపురంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల, కళాశాల వసతిగృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహంలో ఉంటున్న 420 మంది విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, భోజన సౌకర్యాలను పరిశీలించారు. వీరిలో 320 మంది పాఠశాల విద్యార్థులు, 100 మంది కళాశాల విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులు భోజనం చేసే ప్రదేశాన్ని, వంటశాలను పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, మెనూ అమలు, భోజనం అందించే సమయాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వంటకు ఉపయోగించే ఆహార పదార్థాల నాణ్యతను, నిల్వ గదిలో ఉన్న కూరగాయలు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను పరిశీలించారు. నిల్వల నిర్వహణ, స్టాక్ రికార్డులను తనిఖీ చేశారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందించే విధానంపై సిబ్బందిని ఆరా తీశారు. వంటశాల పరిసరాలు, ఆహార పదార్థాల నిల్వ గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. వంటకు తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులనే వినియోగించాలని, భోజనం తయారీ, వడ్డింపు సమయంలో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. కలుషిత ఆహారం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వసతిగృహంలోని శుద్ధి చేసిన తాగునీటి కేంద్రం పనితీరును పరిశీలించి, విద్యార్థులకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని, ఆహారం, తాగునీరు, వసతి సౌకర్యాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

అనంతరం విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ అంకిత్.. పాఠ్యాంశాలపై పట్టు సాధించి, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, పాఠశాల, కళాశాల స్థాయి నుంచి క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తనిఖీ సమయంలో వసతిగృహ వార్డెన్ విధుల్లో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

రబీ సాగులో నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలి



-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు
-వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి
-ధాన్యం కొనుగోళ్లలో రైతులకు కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందాలి
-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలి
-యంగ్ ఇండియా పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి
-సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను గడువులోగా పూర్తి చేయాలి
-వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్య, భూసేకరణ, , వీధి కుక్కల నియంత్రణపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 13(తెలంగాణ పత్రిక)

రాబోయే రబీ 2026-27 సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని, రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు సూచించారు.ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని పరిస్థితుల నేపథ్యంలో వరి సాగును నివారించి ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశించారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్యాశాఖ, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ పలు అంశాలను సమీక్షించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ శ్రీరాములు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి రబీ 2026-27 సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేనందున వరి సాగును నివారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు సూచించారు. రైతులను ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లించాలని, సూక్ష్మ సేద్య విధానాలను ప్రోత్సహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ, ఖరీఫ్ పంటల ఉత్పాదకత పెంపు, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల



ఏర్పాటుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుతో కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర పథకాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్లలో రైతులకు నష్టం జరగకూడదుప్రస్తుతం ప్రైవేటు మార్కెట్‌లో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించినప్పటికీ కనీస మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కనీస మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోకుండా చూడాలని స్పష్టం చేశారు.అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనుగోళ్లకు సిద్ధంగా ఉంచాలని, రైతులందరి వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం సేకరణ ప్రక్రియను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలి విద్యాశాఖపై సమీక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ సూచించారు. ఎఫ్‌ఆర్‌ఎస్ ద్వారా హాజరును పర్యవేక్షించాలని, విద్యార్థుల హాజరు కనీసం 90 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల వారీగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా సమీక్షించాలని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు మెరుగ్గా ఉంటే విద్యార్థుల హాజరు కూడా పెరుగుతుందని, క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ అభ్యసన వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యా మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలిరూసా 2.0, పీఎం ఉషా పథకాల కింద మొత్తం 41 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 8 పనులు



పూర్తయ్యాయని, మరో 33 పనులు పురోగతిలో ఉన్నాయని సీఎస్ తెలిపారు. మంజూరైన నిధుల్లో ఇప్పటివరకు 41 శాతం మాత్రమే ఖర్చు చేసినందున మిగిలిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద మంజూరైన నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్ల వ్యయంతో 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు రూ.625 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. పనుల పురోగతిని కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షిస్తూ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.అదేవిధంగా రూ.1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణలో జాప్యం ఉండకూడదుప్రభుత్వ అభివృద్ధి పనులు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సీఎస్ సూచించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులను కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు నిధులు కూడా మంజూరు చేస్తామని తెలిపారు.వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కల సమస్యను సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలని సీఎస్ సూచించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వీధి కుక్కలను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటిని పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత పథకం కింద చేపట్టే పనులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, గ్రామాల్లో నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సూచించారు. నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడే పనులను విస్తృతంగా చేపట్టాలని, అన్ని కాలువలను శుభ్రం చేసి అవసరమైన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 3వ రోజు అన్నప్రసాద వితరణ



-అన్నప్రసాద వితరణ సందర్భంగా స్వాములకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 13:(తెలంగాణ పత్రిక):-

పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 41రోజుల ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని అయ్యప్ప స్వాములకు స్వయంగా అన్నప్రసాదాన్ని వితరణ



చేశారు. ఈరోజు సుమారు 3,500 మంది అయ్యప్ప స్వాములు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్తీకమాసంలో అయ్యప్ప స్వాములకు సేవ చేసే అవకాశం కల్పించడం ఎంతో సంతోషకరమని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 41రోజుల పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. భక్తి, సేవాభావంతో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది అని అన్నారు.

హౌసింగ్ బోర్డు చిన్న చెరువు కట్ట నిర్మాణ పనులను పరిశీలించిన... ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 13:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో ఉన్న చిన్న చెరువు పై చేపట్టిన చెరువు కట్ట నిర్మాణ పనులను ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని, చెరువు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



ఆపదలో ఉన్నవారికి అండగా గడ్డం సుభాష్



ముధోల్: 13నవంబర్ (తెలంగాణ పత్రిక)

ఆపదలో ఉన్నవారికి అండగా నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు, అంబులెన్స్ డ్రైవర్ గడ్డం సుభాష్ ఆదర్శంగా నిలుస్తున్నారు.ముధోల్ మండల కేంద్రానికి చెందిన పూజా అనే గర్భిణి కి శుక్రవారం పురిటి నొప్పు లు రావడంతో కుటుంబ సభ్యులు గడ్డం సుభాష్‌ను సంప్రదించారు.వెంటనే స్పందించి తన సొంత వాహనంలో ఆమెను భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి తరలించారు. ఇది ఆమె కు రెండో కాన్పు కావడంతో వైద్యులు సిజేరియన్ ఆపరే షన్ నిర్వహించగా, ఆ మ హిళ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో సామాన్య ప్ర జలకు మెరుగైన వైద్య సేవ లు అందేలా అవసరమైన సమయంలో సంబంధిత అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబాలకు సహకారం అందించడం గడ్డం సుభాష్ ప్రత్యేకతగా నీలుస్తున్నారు. ముఖ్యంగా అర్ధరాత్రి వేళల్లోనూ, అత్యవసర పరిస్థితుల్లోనూ తన సొంత వాహనంతో ముందుకు వచ్చి ఎంతో మందికి సహాయం చేస్తున్నారు.గత పది రోజుల వ్యవధిలోనే ముగ్గురు గర్భిణులను తన సొంత వాహనంలో ఆసుపత్రులకు తరలించి సమయానికి వైద్య సేవలు అందించడంతో మండల వ్యాప్తంగా ఆదరణ పొందుతున్నారు.

పుస్తకాల్లో చదివిన పాఠాలు ప్రత్యక్షంగా చూసి నేర్చుకున్న విద్యార్థులు



కరీంనగర్ జిల్లా నవంబర్ 13 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

శ్రీ రాజరాజేశ్వర (గా==)డిగ్రీ ప్రభుత్వ కళాశాల జంతు శాస్త్ర విద్యార్థులకు ఈరోజు కరీంనగర్లోని జింకల పార్కు సందర్శన కొత్త అనుభూతుని అందించింది అని జంతు శాస్త్ర విభాగాదిపతి కిరణ్మయి అన్నారు కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని జింకల పార్కును సందర్శించారు ఆ పార్కులో వివిధ రకాల పక్షులు, జంతువులను ఆసక్తిగా పరిశీలించి పాఠ్య అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగాధిపతి కిరణ్మై తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు

మండలానికి 458 కొత్త పింఛన్లు మంజూరు

-నియామక పత్రాలు అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో రాజేందర్ అధ్యక్షతన నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమం రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తోందని పేర్కొన్నారు.గంభీరావుపేట మండలానికి కొత్తగా 458 పింఛన్లు మంజూరు అయ్యాయని, ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19 నుంచి జిల్లాలో కొత్తగా మంజూరైన పింఛన్ల నగదును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు రూ.20,650 కోట్ల రుణమాఫీ ద్వారా 25.20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చామని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అర్హులైన పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని అన్నారు . ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతీరెడ్డి, మేజర్ సర్పంచ్ మల్లుగారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ హమీద్ సింగిల్ విండో చైర్మన్ వేశాల వెంకటి కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ రాష్ట్ర నాయకులు పర్ష హన్మండ్లు తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు మార్కెట్ కమిటీ, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాల అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ దాసరి మమతారెడ్డి



ఓదెల / నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కనుకుంట్ల సాయిలు కుమార్తె నిశిక . వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకురాలు పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ దాసరి మమత రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ నాయకులు మ్యాకల వెంకటేష్, గూడూరి కుమార్, కనుకుంట్ల శ్రీధర్, పిడుగు మల్లయ్య, కుమారస్వామి, కుమార్ , తదితరులు ఉన్నారు.

క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

పాపన్నపేట,నవంబర్ 13:(తెలంగాణ పత్రిక)





మండల కేంద్రమైన పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సింలు శుక్రవారం రోజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణలో భాగంగా సాఫ్ట్బాల్ విభాగంలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి దేవా సూత్ నరేష్,వాలీబాల్ విభాగంలో బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి జి.యువరాజ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారన్నారు. కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్, స్పోర్ట్స్ ఇన్ఛార్జ్ సంతోష్ కుమార్, అధ్యాపక బృందం అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు ఇదే ఉత్సాహంతో రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్‌కు ప్రెస్ క్లబ్ సభ్యుల అభినందనలు







నిజాంసాగర్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 13

ఉమ్మడి నిజాంసాగర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటైన సందర్భంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్‌ను ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు, జర్నలిస్టుల ఐక్యత, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర వంటి అంశాలపై చర్చించారు. అనంతరం నిజాంసాగర్ మండల ఎస్సై జె. శివకుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ శివకృష్ణలను కూడా ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మణ్ దాస్, ఉపాధ్యక్షులు కాశన్న, ఉల్లాజీ, పాల్ దినకర్,అజీజ్, సునీల్, రహీం, సాయిలు, నరేష్, లింగం తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

యాసంగి పంటల ప్రణాళిక రూపొందించాలి

- ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంచాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్య, భూసేకరణ,
- వీబీజీ రామ్ జీ, వీధి కుక్కల నియంత్రణపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 13:

ఈ యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని, రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని పరిస్థితుల నేపథ్యంలో వరి సాగును నివారించి ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ కార్యాచరణ ప్రణాళిక, విద్యాశాఖ, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, వీబీ జీ రామ్ జీ పనుల పురోగతిపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.వరి సాగును నియంత్రించాలి. యాసంగి సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేనందున వరి సాగును నియంత్రించాలని సూచించారు. రైతులను ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లించాలని, సూక్ష్మ సేద్య విధానాలను ప్రోత్సహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ, ఖరీఫ్ పంటల ఉత్పాదకత పెంపు, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుతో కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ఇతర పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలను ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం సేకరణ ప్రక్రియను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

పాఠశాలల్లో హాజరుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ సూచించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరును పర్యవేక్షించాలని, విద్యార్థుల హాజరు కనీసం 90 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాలయాల వారీగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా సమీక్షించాలని తెలిపారు. క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ అభ్యసన వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.పనులను వేగవంతం చేయాలి

రూసా 2.0, పీఎం ఉషా పథకాల కింద మొత్తం 41 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 8 పూర్తయ్యాయని, మరో 33 పనులు పురోగతిలో ఉన్నాయని సీఎస్ తెలిపారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.సమగ్ర శిక్ష, పీఎం శ్రీ పథకాల కింద మంజూరైన నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్ల వ్యయంతో 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ.1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

భూసేకరణలో జాప్యం ఉండకూడదు

ప్రభుత్వ అభివృద్ధి పనులు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసి ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు నిధులు కూడా మంజూరు చేస్తామని తెలిపారు.

వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కల సమస్యను సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలని సీఎస్ సూచించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వీధి కుక్కలను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటిని పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత

వీబీజీ రామ్ జీ పథకం కింద చేపట్టే పనులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, గ్రామాల్లో నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సూచించారు. నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడే పనులను విస్తృతంగా చేపట్టాలని, అన్ని కాలువలను శుభ్రం చేసి అవసరమైన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలి

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. నాబార్డ్ నిధులతో విద్యాలయాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. విద్యాలయాల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని నిత్యం పరిశీలించాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలో వరి సాగును నియంత్రించాలని సూచించారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పప్పు ధాన్యాలు, ఉద్యానవన పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. అగ్రహారంలో డిగ్రీ బాలికల హాస్టల్ భవన నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి విజయ్ సాగర్, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ రామకృష్ణ, నీటి పారుదల శాఖ అధికారి యుగంధర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, ఎస్ డీ సీ మోహన్ సింగ్, పర్యాటక, ఉద్యానవన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథ్‌పూర్‌లో ఘనంగా జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు

రాయికల్ మండల నవంబర్ 13(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో శుక్రవారం జన జాతీయ గౌరవ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పరచా శంకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనూహ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల గొప్పతనాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యసాహసాలు, దేశం కోసం వారు చేసిన త్యాగాలు, పోరాటాల గురించి వివరించారు. గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అలాగే గిరిజన సంస్కృతి, కళలు, పండుగలు, ఆటలు, పాటలు, సంప్రదాయ ఆహారపు అలవాట్లపై కార్యక్రమంలో చర్చించారు. గిరిజనుల సంస్కృతి, కళలను మరింతగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు దేశవ్యాప్తంగా వాటి విశిష్టతను తెలియజేయాలని అభిప్రాయపడ్డారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తానని సర్పంచ్ పరచా శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రభావతి, ఆయా జయసుధ, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విద్యతోనే ఆదివాసి చట్టాలు అమలు

-గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి,

-++ా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర.

వెంకటాపురం. (నూగురు) నవంబర్ 13

తెలంగాణ పత్రిక



శుక్రవారం వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీ లో గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘం సమావేశంలో తాటి రాజేష్ అధ్యక్షతన,గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ.5వ షెడ్యూల్ భూభాగంలో న్యాయ విద్యతోనే ఆదివాసి చట్టాలు అమలు అవుతాయని భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు కు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్వతంత్రానికి పూర్వం స్వతంత్ర అనంతరం ఆదివాసీలు చట్టాలు కోర్టులు తెలియక పోవడం కారణంగా చరిత్రత్మక మైన అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.శతాబ్దాలు గా ఆదివాసులు సొంత భూమిపై అడవి పై నీటి హక్కులు అడుగుతూ పోరాటాలు చేస్తున్నారని,పోరాటాల ఫలితంగా కొన్ని చట్టాలు వచ్చినప్పటికీ వాటిని అమలు చేయమని అడిగే అవగాహన లేక గుడాలకే పరిమితం అవుతున్నారని ఆయన అన్నారు,తమ భూములు వలస గిరిజనేతరులు కబ్జా చేస్తే న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించే జ్ఞానం లేక,అరకొర విద్య ఉన్నప్పటికీ హక్కులు చట్టాలను అమలు చేయమని పాలకులను అడగలేని దుస్థితిలో ఆదివాసీ ప్రజానీకం ఉందని అన్నారు.కోనేరు రంగారావు కమిషన్ రిపోర్ట్ ప్రకారం 8 లక్షల ఎకరాల ఆదివాసీల భూమి అన్యక్రాంతం అయిందని,ఆ భూములను వెనక్కి తెచ్చుకునే అవగాహన తెలివి లేక,ఎన్నో ఎకరాల భూములను గిరిజననేతరుల పరం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఆదివాసులకు రక్షణగా ఎన్నో చట్టాలు కల్పించినప్పటికీ,వాటిని అమలు చేసే పరిస్థితి లేదని అవేదన వ్యక్తం చేశారు.ఆదివాసి ఉపప్రణాళిక పేరుతో వేల కోట్ల రూపాయలు ఆదివాసీల అభివృద్ధి కోసం కేటాయించినప్పటికీ అవి ఏజెన్సీ గ్రామాలకు చేరడం లేదని, ఆ నిధులు ఏ తప్పుడు మార్గంలో వెళ్తున్నాయో ప్రశ్నించే పరిస్థితి అవగాహన లేదన్నారు.ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అంటే వాళ్లకు ప్రశ్నించే తత్వం రావాలి అంటే,భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు.న్యాయ కళాశాల ఏర్పాటు కోసం,ఆదివాసి యువత ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.న్యాయ కళాశాల ఏర్పాటుకు,ప్రత్యేక కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తాటి లక్ష్మయ్య భీమయ్య మహేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా నమోదు చేయాలి

-నవంబర్ 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బీమా పథకం అమలు

-ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ

-గ్రామాలు, పట్టణ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు.. నవంబర్ 18న టాంటాం ద్వారా విస్తృత ప్రచారం

-18--59 సంవత్సరాల వయస్సు గల కుటుంబ సంపాదన సభ్యుల వివరాల సేకరణకు ప్రాధాన్యత

-నామినీ వివరాలు, ఆధార్, మొబైల్ నంబర్ల నమోదులో కచ్చితత్వం పాటించాలి

-దరఖాస్తుల డిజిటలైజేషన్, బీమా క్లెయిమ్‌ల పరిష్కారానికి పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేయాలి

-ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)





తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దేశంలోనే వినూత్నమైనదని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని తెలిపారు. కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా తెలంగాణలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించనున్నట్లు తెలిపారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభిస్తారని, అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా పథకం అమల్లోకి వస్తుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. నవంబర్ 14న జవహర్‌లాల్ నెహ్రూ జయంతి నుంచి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలో నిర్వహించిన తాజా కులగణన సర్వే ద్వారా కుటుంబాలకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

ప్రతి గ్రామం, పట్టణ వార్డులో ప్రత్యేక నమోదు కేంద్రాలు

నవంబర్ 19న ప్రతి గ్రామంలో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి కుటుంబాల వివరాలు సేకరించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాలు, మండలాలు, డివిజన్లు, పట్టణ వార్డుల స్థాయిలో నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి పథకం సమాచారం చేరేలా చూడాలన్నారు. నవంబర్ 18న ప్రతి గ్రామంలో టాంటాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రజలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు.కుటుంబ పెద్ద తమ కుటుంబానికి సంబంధించిన నామినీ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని, ఒకరు లేదా ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ప్రతిపాదించవచ్చని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ,

కుటుంబానికి సంబంధించిన జీవిత బీమా కవరేజీ కోసం 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల కుటుంబ సంపాదన సభ్యుల వివరాలను కచ్చితంగా సేకరించాలని సూచించారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోవాలని తెలిపారు.దరఖాస్తులో జిల్లా, మండలం, గ్రామం లేదా వార్డు వివరాలతో పాటు బీమా పొందే వ్యక్తి పేరు, తండ్రి లేదా భర్త పేరు, లింగం, ఆధార్ ప్రకారం పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ నమోదు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి ఆధార్ నంబర్లు కూడా సేకరించాలన్నారు. నామినీ పేరు, సంబంధం, ఆధార్ వివరాలతో పాటు ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలుగా ఉంటే వారికి కేటాయించే వాటా వివరాలను నమోదు చేయాలని తెలిపారు. నామినీ మైనర్ అయితే వారి సంరక్షకుడు లేదా ప్రతినిధి వివరాలు తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. దరఖాస్తుపై దరఖాస్తుదారుడితో పాటు వివరాలను పరిశీలించిన అధికారి సంతకం ఉండాలని స్పష్టం చేశారు.దరఖాస్తుల డిజిటలైజేషన్‌లో పొరపాట్లకు తావివ్వొద్దు సేకరించిన దరఖాస్తులను డిజిటలైజేషన్ చేసి, సంతకం చేసిన దరఖాస్తుల స్కాన్ ప్రతులను బీమా సంస్థకు పంపించాలని సీఎస్ సూచించారు. అసలు దరఖాస్తులను జిల్లా స్థాయిలో భద్రంగా భద్రపరచాలని తెలిపారు. రాబోయే 15 నుంచి 20 రోజుల పాటు అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనిచేసి ప్రతి అర్హ కుటుంబానికి బీమా రక్షణ కల్పించేలా వివరాల సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. నామినీ వివరాలు, ఆధార్ నంబర్లు, ఇతర సమాచారాన్ని నమోదు చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిజిటల్ రికార్డుల్లోనూ కచ్చితత్వం పాటించాలని స్పష్టం చేశారు.

బీమా క్లెయిమ్‌ల పరిష్కారానికి స్పష్టమైన విధానం

బీమా క్లెయిమ్‌ల పరిష్కారానికి గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి ఎంపీడీఓ, జిల్లా స్థాయి సంబంధిత అధికారి, జిల్లా కలెక్టర్ లేదా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వరకు నిర్దేశించిన విధానంలో దరఖాస్తు చేరేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ తెలిపారు. అనంతరం బీమా సంస్థ ద్వారా నామినీకి రూ.5 లక్షల బీమా మొత్తం అందేలా ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపాలిటీల్లో వార్డు అధికారి, మున్సిపల్ కమిషనర్, సంబంధిత జిల్లా స్థాయి అధికారి ద్వారా క్లెయిమ్ ప్రక్రియ కొనసాగాలని, మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డు అధికారి, డిప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ స్థాయిలో చర్యలు చేపట్టాలని వివరించారు.జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్లెయిమ్‌లు, పెండింగ్ కేసులను నిరంతరం పర్యవేక్షించాలని, అసలు దరఖాస్తుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా రీ సర్వే చేపట్టాలి

-తప్పులకు, వివాదాలకు తావులేకుండా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)



జిల్లాలో చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను ఎలాంటి తప్పులు, వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రీ సర్వే పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలను సమీక్షించారు. రీ సర్వే పురోగతిపై రోజువారీ నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సర్వే పరికరాలకు అదనంగా మరికొన్ని రోవర్లను త్వరలో సమకూర్చనున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం రైతులకు భూముల వివరాలను తెలియజేయాలని, ఎలాంటి అపోహలు, వివాదాలకు అవకాశం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేశారు. సర్వే నిర్వహణతో పాటు రికార్డుల భద్రతకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. భూముల రీ సర్వే పూర్తయితే ప్రస్తుతం నెలకొన్న అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు భవిష్యత్తులోనూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. రీ సర్వే ప్రక్రియను తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాసవి పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం



కామారెడ్డి ,నవంబర్ 13, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని వాసవి పబ్లిక్ స్కూల్లో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు బమ్మెర రవీందర్, కరస్పాండెంట్ భక్తుని రామచంద్రన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

-దూళికట్టలో ఘనంగా నూతన 'చేయూత' పింఛన్ల పంపిణీ.

-పెద్దపల్లి నియోజకవర్గానికి 5,124 నూతన పింఛన్లు మంజూరు.

-నవంబర్ 19న (ఇందిరా గాంధీ జయంతి) లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ.

-జిల్లాలోనే సింహభాగం పెద్దపల్లికే.

- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)





ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఎలిగేడు జూలపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు "నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ" కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందిఎలిగేడు మండలానికి చెందిన 398 నూతన పెన్షన్ లబ్ధిదారులకు, జూలపల్లి మండలానికి చెందిన 406 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ మంజూరు పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అందజేశారు.?ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పేదలు, మహిళలు, చేనేత-గీత తదితర వృత్తిదారుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గతంలో పింఛన్ల కోసం ఏళ్ల తరబడి నిరీక్షించి ఇబ్బందులు పడ్డ అక్కాచెల్లెళ్లకు, సోదరులకు ఈరోజు ఊరట కలిగిస్తూ పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 5,124 మందికి నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

జిల్లాలోనే సింహభాగం పెద్దపల్లికే!

పింఛన్ల పంపిణీ వివరాలను వెల్లడిస్తూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా దాదాపు 11,000 పైచిలుకు నూతన పింఛన్లు రాగా, అందులో ఏకంగా 48 శాతం (5,124 పింఛన్లు) ఒక్క పెద్దపల్లి నియోజకవర్గానికే దక్కడం విశేషమన్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి అర్హులైన పేదలకు న్యాయం చేయగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు.

తిరస్కరణకు గురైన వారికి తీపి కబురు..

?నియోజకవర్గం నుంచి దాదాపు 6,000 పైచిలుకు దరఖాస్తులు రాగా, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శుల పరిశీలన అనంతరం థర్డ్ పార్టీ ఎంక్వైరీ ద్వారా 1,300 నుంచి 1,400 (దాదాపు 10-15%) దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయని వివరించారు. కారు ఉండటం, రైస్ మిల్లులు ఉండటం, 8-10 ఎకరాల భూమి ఉండటం లేదా కుటుంబంలో నౌకరీ ఉండటం వంటి కారణాల వల్ల ఇవి తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. ?అయితే, అర్హత ఉండి కూడా కేవలం 2 నుండి 3 శాతం మందికి చిన్న చిన్న సాంకేతిక కారణాలతో పింఛన్లు రాకుండా పోయాయని, అటువంటి వారిని ఏమాత్రం ఆందోళన చెందవద్దని కోరారు. "మీ బిడ్డగా, మీ ఎమ్మెల్యేగా 100% పర్స్యూ చేసి, రీ-సర్వే ద్వారా ఆ లోపాలను సరిదిద్ది భవిష్యత్తులో పింఛన్ ఇప్పించే పూర్తి బాధ్యత నాదే" అని పునరుద్ఘాటించారు.మంజూరు ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులందరికీ రాబోయే నవంబర్ 19న (మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి) సాయంత్రం లోపు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమ అవుతుందని స్పష్టం చేశారు.?గ్రామాల్లో పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు రాబోయే ఏప్రిల్ నెల నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి, 3-4 నెలల వ్యవధిలో ప్రతి గ్రామంలో నూటికి నూరు శాతం అర్హులకు పింఛన్లు అందిస్తామని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేసిన అనంతరం, ప్రస్తుతం ఇస్తున్న రూ. 2,000 పింఛన్ మొత్తాన్ని ప్రభుత్వం భవిష్యత్తులో మరింత పెంచి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భేష్:

నియోజకవర్గానికి మొదటి విడతలో మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో (రూ. 5 లక్షల ఆర్థిక సాయం) దాదాపు 2,700 మంది పేద ప్రజలు ఇప్పటికే ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకుంటున్నారని, ఇచ్చిన మాట ప్రకారం పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని చెప్పారు. ?ఈ కార్యక్రమంలో ఎలిగేడు, జూలపల్లి మండలాల ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

యువతకు కాంగ్రెస్‌లో పెద్దపీట

-గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అవకాశాలు కల్పిస్తాం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు, నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కీలకమని, యువతకు అన్ని రంగాల్లో తగిన అవకాశాలు కల్పిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని తన నివాసంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.ఆర్. దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ సమక్షంలో ఆత్మకూరు మండలంలోని 15 గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత కల్పిస్తామని, రాజకీయాల్లో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. యువతను ప్రోత్సహిస్తూ అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు జిల్లా అధ్యక్షుడు కె.ఆర్. దిలీప్ రాజ్, నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్, మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే నాయకత్వంలో గ్రామగ్రామాన యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని మాదాసి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్నూరు కాపు నూతన కార్యవర్గం నియామకం

-అధ్యక్షులుగా పల్లె బాలయ్య



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గాన్ని చక్రం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులు పల్లె బాలయ్య ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి చిట్టంపల్లి స్వామి సంయుక్త కార్యదర్శిగా వేశాల రమేష్ కోశాధికారి పెన్నింగారి రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పల్లె బాలయ్య మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తనకు సంఘ సభ్యులు సహకరించాలని కోరారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



కామారెడ్డి ,నవంబర్ 13, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని పార్టీ సీనియర్ నాయకులు మన్నె సాయిరెడ్డి తల్లి మన్నే శకుంతల , గోసానిపల్లి శంకర్ భార్య గోసానిపల్లి రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు . శుక్రవారం వారి కుటుంబ సభ్యులను మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పరామర్శించి ఓదార్చి వారికి ధైర్యం చెప్పినారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కుంచాల శేఖర్ దోమకొండ ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ పోలీస్ కృష్ణాజి రావు గూడెం బాలరాజు హనుమండ్లు సెట్ పట్టణ అధ్యక్షులు కిషన్ రెడ్డి వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్ నాయకులు కానుగంటి నాగరాజు బుర్రి రవి బోబ్బసాని శంకర్ అనుమాల అశోక్ నిమ్మ రాజనర్సు బండారి రామస్వామి రాజం తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

-డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి

-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 14 నవంబర్





జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రేవ్, నాన్‌గ్రేవ్, మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసులతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. ప్రతి కేసులో పక్కా సాక్ష్యాధారాలు సేకరించి, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేయాలని, దర్యాప్తు పూర్తి చేసి సకాలంలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. మిస్సింగ్ కేసుల్లో బాధితుల ఆచూకీ గుర్తించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని, ఎన్‌బీడబ్ల్యూ కేసుల్లో వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తనిఖీల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు ప్రతిరోజూ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో పోలీసు నిఘా పెంచాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన 34 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రమేష్, వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి కలానికి జాతీయ గుర్తింపు.. నీటి విలువను చాటిన అక్షయ కవిత'

-జాతీయస్థాయి కవితా పోటీలో మెరిసిన లక్ష్మీదేవిపల్లి విద్యార్థిని

-'నీరు' కవితకు అరుదైన గుర్తింపు.. దండు అక్షయకు నగదు బహుమతి, ప్రశంసాపత్రం

-విద్యార్థినిలోని సాహిత్య ప్రతిభను వెలికి తీసిన తెలుగు ఉపాధ్యాయుడు మహేంద్రా రెడ్డి

నంగునూరు/నారాయణరావుపేట, నవంబరు 13(తెలంగాణ పత్రిక):



చిన్న వయసులోనే తన కలానికి పదును పెట్టి, ప్రకృతి ప్రాధాన్యతను అక్షరాల్లో ఆవిష్కరించిన ఓ విద్యార్థిని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. నీటి ఆవశ్యకత, వ్యవసాయంతో దాని అనుబంధం, ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని హృద్యంగా కవిత్వీకరించిన దండు అక్షయ జాతీయ స్థాయి కవితా పోటీలో ఎంపికై పాఠశాలకు, గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచింది. సిద్ధిపేట జిల్లా నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న దండు అక్షయకు ఈ అరుదైన అవకాశం దక్కింది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సాహిత్య పోటీల్లో భాగంగా వివిధ సాహిత్య ప్రక్రియల్లో విద్యార్థుల నుంచి రచనలు ఆహ్వానించారు. ఈ పోటీల్లో అక్షయ రాసిన 'నీరు' అనే కవిత ఎంపికై ప్రశంసలు అందుకుంది.

నీటి విలువను చాటిన అక్షరాలు!

నీరు కేవలం ప్రకృతి ప్రసాదించిన వనరు మాత్రమే కాదు.. సమస్త జీవకోటికి జీవనాధారం, వ్యవసాయానికి ఆయువుపట్టు అనే సందేశాన్ని అక్షయ తన కవితలో అద్భుతంగా ఆవిష్కరించింది. బోర్లు, బావులు, నదులు, ప్రాజెక్టులు, చెరువులు, కాలువల ద్వారా ప్రవహించే నీరు పంటలకు, వచ్చని ప్రకృతికి, రైతన్నల బతుకులకు ఎంతటి ఆధారమో కవితా రూపంలో వివరించింది. అదే సమయంలో అకాల వర్షాలు, వరదలతో రైతులు ఎదుర్కొనే కష్టాలను, అప్పుల బాధలను, నీటి వల్ల కలిగే నష్టాలను కూడా తన కవితలో ప్రతిబింబించింది. నీరు జీవనాధారమే కాదు.. ప్రకృతి ప్రకోపిస్తే కన్నీటికి కూడా కారణమవుతుందనే వాస్తవాన్ని నీరు అనే కవితలో...

నీరు

ప్రాణికోటికి జీవనాధారం
వ్యవసాయానికి ఆధారం
పంటలకు ప్రాణాధారం
జగతికి మూలాధారం
బోరులైనా , బావులైనా
నదులైనా , ప్రాజెక్టులైనా
చెరువులైనా, కాలువలైనా
పారేది పంటల కొరకే
పచ్చని ప్రకృతి కొరకే
కూలీల పనుల కొరకే
రైతన్నల బాగు కొరకే
తప్పు దారిలో వచ్చిన వాన
తిప్పలు రైతుకు చానా
నిప్పైతుంది నీరు
నిలువునా ముంచుతోంది నీరు
కన్నీరు కారిస్తుంది నీరు
కడలిని ముంచెత్తుతుంది నీరు

అంటూ సరళమైన పదాలతో, సామాజిక స్పృహతో వ్యక్తీకరించింది. బాల్యంలోనే ఇంతటి ఆలోచనాత్మకమైన కవితను రచించడం విశేషంగా నిలిచింది.

ఈ నెల 22వ తేదీన పురస్కార ప్రదానం

జాతీయస్థాయిలో ఎంపికైన దండు అక్షయకు ఈ నెల 22వ తేదీన తెలంగాణ సారస్వత పరిషత్తులో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో రూ.500 నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేయనున్నారు. చిన్నారి సాహిత్య ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన మండల విద్యాధికారి ఎం. గౌరీ మోహన్, పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎ.శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పోతుల రమేశ్, ఏఏపీసీ చైర్మన్ మేకల ప్రమీలతో పాటు ఉపాధ్యాయ బృందం అక్షయను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినికి మార్గదర్శకత్వం వహించి, కవితా రచన పట్ల ఆసక్తిని పెంపొందించిన తెలుగు ఉపాధ్యాయుడు పిన్నింటి మహేంద్రారెడ్డిని అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతకు సరైన ప్రోత్సాహం లభిస్తే జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటగలరనే దానికి దండు అక్షయ విజయం నిదర్శనంగా నిలుస్తోంది. పుస్తకాల్లోని పాఠాలకు పరిమితం కాకుండా సమాజం ఎదుర్కొనే సమస్యలను అక్షరాల్లో పలికించిన ఈ బాల కవయిత్రి మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి





-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రహదారి ప్రమాదాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు సంబంధిత అధికారులంతా కలిసి పని చేయాలన్నారు. బ్లాక్ స్పాట్ లు గుర్తించి, ఆ ప్రదేశాల్లో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. వేగ నియంత్రణలు, సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. రహదారుల వెంబడి అక్రమంగా వాహనాలు నిలిపితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లపై పశువులు సంచరించకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పశువులు రోడ్లపైకి వదిలే యజమానులకు జరిమానాలు విధించాలని పేర్కొన్నారు. అవసరమైతే పశువులను స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు.రోడ్ల వెంబడి ఆక్రమణలు తొలగించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను పూర్తి స్థాయిలో నిర్మూలించాలన్నారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణకు తమ శాఖ పరిధిలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీలు నిర్వహించి, డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్, హెల్మెట్ లేని డ్రైవింగ్ చేసే వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. రహదారి భద్రతపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో రహదారి ప్రమాదాల నియంత్రణకు చేపట్టే కార్యక్రమాలన్నింటికీ పోలీసు శాఖ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఎస్పీ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

అర్హులైన పేదలకు పెన్షన్లతో ఆర్థిక భరోసా







-అశ్వారావుపేట నియోజకవర్గానికి 4,900 నూతన పెన్షన్లు.. దమ్మపేట మండలంలో 907 మందికి లబ్ధి

-ప్రజాసేవే నా లక్ష్యం.. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉంటా -- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

తెలంగాణ పత్రిక -- దమ్మపేట, నవంబర్ 13

అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన పింఛన్లను మంజూరు చేసిందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. అశ్వారావు పేట నియోజకవర్గ వ్యాప్తంగా 4,900 మందికి నూతన పింఛన్లు మంజూరు కాగా, దమ్మపేట మండలంలో 907 మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. దమ్మపేటలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే పింఛను మంజూరు పత్రాలను అందజేశారు. ఈ నెల 19వ తేదీ నుంచి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పింఛను నగదు జమ కానుందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హులకు ప్రతినెలా అందే పింఛను వారి కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ వంటి పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. కొత్త రేషన్ కార్డులు, నూతన పింఛన్ల మంజూరుతో మరింత మంది అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు.

పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉంటా

2014 నుంచి ఎలాంటి పదవులు లేకపోయినా ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉన్నానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భావోద్వేగంగా పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూశానని, కనీస అవసరాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులను గమనించానని గుర్తుచేశారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి వారి సమస్యలను నేరుగా పరిష్కరించే అవకాశం లభించిందని, ఇందుకు ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారి అవసరాలు తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు పదవులు ఉన్నా లేకపోయినా ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన పేదలకు ఇళ్ల మంజూరు ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ కార్యక్రమం శనివారం నుంచి ప్రారంభం కానుందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ పేదలు పూరి గుడిసెల్లో నివసించే పరిస్థితి ఉండకూడదని, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇళ్ల మంజూరులో పార్టీలకతీతంగా, ఎలాంటి వివక్షకు తావులేకుండా నిజమైన అర్హులనే నిష్పక్షపాతంగా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దిశెట్టి జ్యోతి, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, తహసీల్దార్, ఉప కలెక్టర్ మద్దినేని మురళి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వంకా జానకిరామ్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పింఛను లబ్ధిదారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

(తెలంగాణ పత్రిక)13/11/26జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి



వాహనదారులకు స్పష్టమైన మార్గసూచికలు ఏర్పాటు చేయాలి బ్లాక్‌స్పాట్ల గుర్తింపు,లైటింగ్, పార్కింగ్, పెట్రోలింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేస్తూ, భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారితో పాటు అంతర్రాష్ట్ర రహదారులు, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారుల్లో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జాతీయ రహదారిపై పెండింగ్‌లో ఉన్న భద్రతా పనులను వేగంగా పూర్తి చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను ఆదేశించారు. టోల్ ప్లాజాలు, హోటళ్ల వద్ద సర్వీస్ రోడ్లపై వాహనాల పార్కింగ్‌ను నియంత్రించి నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు నిలిపేలా చర్యలు చేపట్టాలన్నారు. టోల్ ప్లాజాలు, ముఖ్యంగా మలుపుల వద్ద అదనపు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్, పెట్రోలింగ్ సేవలను చురుకుగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయంలో టోల్‌ఫ్రీ సేవలు సమర్థవంతంగా పనిచేసేలా చూడాలన్నారు. ఎర్రవల్లి ఎక్స్ రోడ్ వద్ద జోగులాంబ గద్వాల జిల్లాను సూచించే బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అలంపూర్ జోగులాంబ ఆలయానికి వెళ్లే దిశ, దూరాన్ని స్పష్టంగా తెలిపే సూచిక రహదారిపై బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా జిల్లాకు వచ్చే భక్తులు, పర్యాటకులకు ఆలయానికి చేరుకునే మార్గం సులభంగా ఉంటుందని తెలిపారు. రాయచూర్, అయిజ, గట్టు, ఎర్రవల్లి రోడ్డులను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టి రహదారి భద్రతను మెరుగుపరచాలని ఆదేశించారు. హైవేలు, ప్రధాన రహదారులపై నిరంతర పెట్రోలింగ్, ట్రాఫిక్ పర్యవేక్షణ చేపట్టి అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, అక్రమ పార్కింగ్‌ను కట్టడి చేస్తూ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖను ఆదేశించారు. హైవేలపై ఆర్టీసీ బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆపకుండా నిర్దేశిత బస్‌స్టాప్‌లలోనే నిలిపేలా డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. హైవేలు, గ్రామీణ రహదారుల వద్ద ఉన్న వైన్ షాపులను ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేయాలన్నారు. సరైన పార్కింగ్, మద్యం సేవించేందుకు అవకాశం లేకుండా చూడడం, వ్యర్థాల నిర్వహణతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వైన్ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఆర్టీఓ అధికారులు హైవేలు, ప్రధాన రహదారులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. పోలీస్, ఆర్టీసీ, ఆర్‌అండ్‌బీ, ఎన్ హెచ్ఏఐ, తదితర శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ రహదారి భద్రతను మరింత పటిష్టం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్‌అండ్ బి ఈఈ ప్రగతి, డిటిఓ రాధిక, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు, సంబంధిత శాఖల ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రాజకీయ జోక్యాన్ని నివారించాలి

(తెలంగాణ పత్రిక)13/11/26



ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సెంటర్లు నిర్వహించాలి. సిఐటియుడిమాండ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రాజకీయ జోక్యాన్ని నివారించి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వివోఏ లను ఇన్చార్జిలుగా నియమించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్ గారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మహిళా సంఘాలకు బాధ్యతలు అప్పజెబుతు వివోఏ లను ఇన్చార్జిలుగా నియమించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. కానీ జోగులాంబ గద్వాల జిల్లాలో గత కొంతకాలంగా స్థానిక ప్రజాప్రతినిధులు వారి రాజకీయ అనుచరులను అడ్డం పెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పెత్తనం చేస్తున్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద రాజకీయ జోక్యం పెరగడం వల్లే తరచు అధికార, ప్రతిపక్షాల మధ్య గొడవలు జరుగుతున్నాయని కావున ప్రభుత్వం నిర్ణయించిన మేరకు వివోఏ ఇన్చార్జిలుగా నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కొంతమంది సీసీలు ఉద్దేశపూర్వకంగా, కారణం లేకుండా వివోఏల గ్రేడింగ్ పోగొడుతూ వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. జాబ్ చార్ట్ లో లేని అనేక రకాల పనులు వివోఏ లతో చేయిస్తూ వేధింపులకు గురి చేస్తున్న సీసీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న వివోఏ లను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏ ల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి,కార్యదర్శి తిమ్మప్ప జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటరామయ్య, సహాయ కార్యదర్శులు సరస్వతి, ఎం శ్రీనివాస్, వివోఏలు లక్ష్మన్న గోవిందమ్మ,రుతమ్మ,రాధమ్మ, సరస్వతి,పావని,లక్ష్మి,నారాయణ, సత్యన్న తదితరులు పాల్గొన్నారు. ధన్యవాదాలతో డ్యాం అంజి ఐకేపీ వివోఏ సంఘం జిల్లా అధ్యక్షుడు

అందరికీ న్యాయం చేస్తా

- ఎస్టీల ఇళ్ల నేలమట్టంపై ఎమ్మెల్యే భరోసా



హైదరాబాద్, నవంబర్ 12(జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధి హకీంపేట్ ఐఏఎస్ కాలనీ దగ్గర ఉన్న నాలా మీద నిరుపేదలైన ఎస్టీ కుటుంబాలకు సంబంధించిన సుమారు వంద ఇళ్లను జిహెచ్ఎంసి అధికారులు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నేలమట్టం చేశారు. ఇందుకు నిరసనగా సీపీఎం నాయకులు అక్కడకు చేరుకుని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు, బస్తీ నాయకులతో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ వెంటనే ఆర్డీఓతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు లేదా డబల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు అయ్యేలా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతానని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. అనంతరం సిపిఎం పార్టీ నాయకులు టి. సాయి, శేషగిరిరావు మాట్లాడుతూ యాభై ఏళ్లుగా దాదాపు వంద నిరుపేద కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయని, గత ప్రభుత్వ హయాంలో న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జాకటి స్వామి, దేవేందర్, రుక్మిణి బాయి, రేణుక బాయి, గమ్యా నాయక్, లలితా బాయి, లక్ష్మీబాయి, బస్తీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపేటలోసమీకృత వ్యవసాయ పరికరాల కేంద్రం ఏర్పాటు



కామారెడ్డి ,నవంబర్ 13, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వ్యవసాయం చేస్తున్న చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ పరికరాలను అందుబాటులోకి తీసుకొని రావాలని ప్రభుత్వ నిర్ణయం మేరకు శుక్రవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామంలో వ్యవసాయ పరికరాల అద్దె కేంద్రాన్ని స్థానిక గౌరవ సర్పంచ్ అక్షర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ మహిళ సంఘాల ద్వారా రైతులకు గ్రామ స్థాయిలో వ్యవసాయ పరికరాలను తీసుకొని రావడం వ్యక్తం చేశారు. ఇంతకు ముందు వేరే గ్రామాల నుండి అద్దెకు తీసుకుని వచ్చి వ్యవసాయానికి ఎక్కువ ధరలు చెల్లించే వాళ్ళం ఈ కేంద్రం ద్వారా చేపడుతున్న పనులు అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మణి దీపికా మేడం సబ్సిడి వ్యవసాయ యంత్ర పరికరాలను ఆన్లైన్ లో అప్లై చేసుకొని లబ్ధి పొందాలని పేర్కొన్నారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి. వారి కుటుంబ సభ్యులకు అదనపు ఆదాయం రావడానికి ఇటువంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మధు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఉపసర్పంచ్ లు, సొసైటీ సీఈవో మండల మహిళా సమాఖ్య పాలక వర్గం సభ్యులు రేణుక, స్వప్న, శారద, ఏపిఎం శ్రీనివాస్, సిసి లు, వాసన్ ఎన్జీవోస్రీనివాస్, వివో లు పాల్గొన్నారు.

మి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించండి

-ప్రధానోపాధ్యాయురాలు పద్మ సర్పంచ్ సతీష్



ఓదెల /నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)

మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించండని బడికి రాని పిల్లల ఇంటికి వెళ్ళిన ఓదెల సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ప్రధానోపాధ్యురాలు పద్మ గ్రామంలో బడికి సరిగా వెళ్లని విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పిల్లలను బడికి వెళ్ళే విధంగా సర్పంచ్ సతీష్ మరియు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ విద్యార్థుల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకు అన్ని రకాల సదుపాయాలు ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం పాలు గుడ్డు మరియు యూనిఫాం,పుస్తకాలు మంచి విద్యా బోధన చెప్పే గురువులను ఇచ్చినపుడు తల్లిదండ్రులు కూడా పిల్లలను రెగ్యులర్ గా పాఠశాలకు పంపించాలని చదువుకుంటేనే భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని విద్య లేని వాడు వింత పశువు గా మార్తాడని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ తో పాటు సర్పంచ్ పిల్లల తల్లిదండ్రులను పాల్గొన్నారు

ఎల్వీపీఈఐ లో ప్రభుత్వ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ సేవలు



ముధోల్:13నవంబర్(తెలంగాణ పత్రిక)

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు, ఆరోగ్య బీమా వినియోగదారులకు ముధోల్ ఎల్వీపీఈఐ కంటి ఆసుపత్రిలో లో ఈహెచ్ఎస్(ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్) సేవలను వినియోగించుకోవాలని ఆస్పత్రి మేనేజర్ టి. శ్రీకాంత్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూఈహెచ్ ఎస్ పథకంలో కంటి శాస్త్ర చికిత్సలు, ఆరోగ్య భీమా ద్వారా క్యాష్ లెస్ విధానంలో సేవలు ఉన్నట్లు తెలిపారు. కంటి సంబంధిత వ్యాధులు, చికిత్సలు వైద్య సేవలు పొందవచ్చన్నారు. కంటి వైద్యంపై నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే పరీక్షలను చేసుకోవాలని పేర్కొన్నారు.ఎల్వీపీఈఐ మీ కంటి ఆరోగ్యం.. మా బాధ్యత అని తీర్పునిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా ఆడువాల జ్యోతికి కీలక పదవి

-కాంగ్రెస్ నేత ఎన్నం కిషన్ రెడ్డి హర్షం

జగిత్యాల, నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):



కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా ఆడువాల జ్యోతిలక్ష్మణ్ చింతల నిర్మలరెడ్డి లకు కీలక పదవులు దక్కడం అభినందనీయమని కాంగ్రెస్ నేత ఎన్నం కిషన్ రెడ్డి హర్షం ప్రకటించారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా పని చేస్తున్న చింతల నిర్మలారెడ్డి నీ టీపీసీసీ అధికార ప్రతినిధిగా జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ను జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ నియామకాల పట్ల ఎన్నం కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం జ్యోతిలక్ష్మణ్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ నియామకాలు జరిగాయని కిషన్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులో వీరు మరింత ఉన్నతంగా ఎదగాలని పార్టీ ప్రతిష్ఠకు పాటుపడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.

బాల శాస్త్రవేత్తల అడుగులు వికసిత భారత్ వైపు పరుగులు

కామారెడ్డి, నవంబర్ 13, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా స్థాయి జాతీయ సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యా శాఖ అధికారి మల్లికార్జున్ మాట్లాడుతూ, నేటి బాల శాస్త్రవేత్తల అడుగులు 'వికసిత భారత్' వైపు పరుగులు తీయాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ ఆలోచనతో, పరిశోధనాత్మకంగా ప్రశ్నించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. నేటి జీవన విధానంలోని అనేక సమస్యలకు వినూత్న, సృజనాత్మక ఆలోచనలతో పరిష్కార మార్గాలను శోధించాలని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా వివిధ సైన్స్ సంబంధిత కార్యక్రమాలలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషే కారణమని కొనియాడారు. ప్రతి విద్యార్థి నిత్యం సైన్సును నేర్చుకుంటూ భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలని, భవిష్యత్తులో భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల వివరాలు:

అనంతరం కామారెడ్డి జిల్లా నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడు (7) ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి, విద్యార్థులకు మరియు గైడ్ ఉపాధ్యాయులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఎంపికైన ప్రాజెక్టుల వివరాలు కింది విధంగా ఉన్నాయి స్మార్ట్ ఫ్లడ్ మానిటర్ సాయి కృతి ఎస్.పి.ఆర్ హై స్కూల్ ఏబీసీస్ యాంటీబయోటిక్స్ ఈ. వెంకట గణేష్ జడ్పీహెచ్ఎస్ భిక్కనూర్ బాలుర అగ్రి చిప్ కె. రూపశ్రీ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ తాడ్వాయి సోలార్ మల్టీ సీడర్ సాత్విక్ గౌడ్ -- జడ్పీహెచ్ఎస్ పాల్వంచ డెవలప్‌మెంట్ ఆఫ్ మైక్రో ల్యాబ్ ఆన్ చిప్ జడ్పీహెచ్ఎస్ భిక్కనూర్ బాలిక గ్రాండ్‌మాస్ కిచెన్ ఎన్. మేఘన -- జడ్పీహెచ్ఎస్ ఎర్రపహాడ్ 5 ఆర్'స్ 5 సాయి చరణ్ ఉ భువన్ జడ్పీహెచ్ఎస్ దేవునిపల్లి పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణకర్రావు, పాఠశాల ప్రిన్సిపల్ ప్రణీత, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, గణిత శాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షుడు రామారావు, ప్రతినిధులు సత్యనారాయణ, వాసు, శ్రీనివాస్, మహిపాల్, తాడ్వాయి శ్రీనివాస్, గౌరీ, సుశీల, ఇతర గైడ్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం

-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత కమిటీ ఆధ్వర్యంలో, ప్రతిమ ఫౌండేషన్, కరీంనగర్ వారి సహకారంతో మహిళా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత రుతుచక్రం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షత వహించగా, మహిళా సాధికారత కమిటీ కోఆర్డినేటర్ వి వాణి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రతిమ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయినపల్లి హరిణి పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, రుతుచక్రం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన జీవనశైలి వంటి అంశాలపై వివరించారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రుతుచక్రం అనేది సహజమైన శారీరక ప్రక్రియ అని, దీనిపై సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ ఉద్యోగ రంగంలోనే కాకుండా వ్యాపారవేత్తలుగా కూడా ఎదిగి ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు.



కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ

మహిళల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత రుతుచక్రంపై ప్రతి విద్యార్థినికి శాస్త్రీయమైన అవగాహన ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలంటే విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబన ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సా గౌడ్ మాట్లాడుతూ

మహిళా ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, ప్రతిమ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. మా స్వచ్ఛంద సంస్థ గంభీరావుపేట వ్యవస్థాపకులు మల్లుగారి నర్సాగౌడ్ మాట్లాడుతూ ప్రతిమ ఫౌండేషన్ 2013లో ప్రారంభమైనప్పటి నుండి గంభీరావుపేట గ్రామంతో పాటు మండల పరిధిలోని ప్రజలకు విద్య వైద్య రంగంలో అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఫౌండేషన్ ద్వారా మహిళలు, విద్యార్థులు గ్రామీణ ప్రజలకు అందిస్తున్న సేవలు సమాజ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని ప్రశంసించారు. డాక్టర్ మాధురి విద్యార్థినులకు రుతుచక్రం సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత, శానిటరీ న్యాప్కిన్ల వినియోగం గురించి వివరించారు. విద్యార్థినుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి వారిలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించారు.

మహిళా సాధికారత కమిటీ కోఆర్డినేటర్ వి వాణి మాట్లాడుతూ



మహిళా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత మరియు రుతుచక్రంపై విద్యార్థినులకు సరైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ మాట్లాడుతూ విద్యార్థులకు సూచనలు ఇచ్చి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు కళాశాల ప్రిన్సిపల్ ను నిర్వహకులను అభినందించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిమ ఫౌండేషన్ వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటకు రెండు శానిటరీ ప్యాడ్ డిస్పోజల్ మెషీన్లను విరాళంగా అందజేశారు ఆరోగ్య సేవలకై కళాశాలతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఫౌండేషన్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ కె. కౌశిక్, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ శ్రీమతి గీతారెడ్డి, శ్రీ రాజిరెడ్డి వెంకటలక్ష్మి వారి బృందం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రభాకర్, అధ్యాపకులు డాక్టర్ పి. ధర్మపురి, డాక్టర్ జె. శ్రావణ్ కుమార్, డాక్టర్ ఎన్. ఆది విష్ణు, డాక్టర్ కె.వి. భిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్, సుచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, దీపిక, భార్గవి, విజయ, శంకర్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

-విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

కామారెడ్డి ,నవంబర్ 13, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయాలను పూర్తిగా విడుదల చేయాలని కోరుతూ 5000 ల మంది విద్యార్థులతో నిరసన,భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కోర్సులు పూర్తి చేసుకున్నప్పటికీ వారి సర్టిఫికెట్స్ కళాశాలలోనే ఉండిపోవడంతో ఉన్నత విద్యకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఓబీసీ విద్యార్థులు దూరమవుతున్నారని వెంటనే పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది,రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కార్యాచరనను రూపొందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ నీల బాలు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల కు సంబంధించిన ఫీజు బకాయలను విడుదల చేయకుండా,ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన వాటినే విడుదల చేసి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తుందని,కమిషన్లు తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుబకాయలు ఇవ్వడం జరిగిందని,పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కళాశాలలకు ఫీజుబకాయలు విడుదల కావడం జరిగితే కామారెడ్డికి ఎందుకు



విడుదల చేయలేదు అని ప్రశ్నించారు.33 జిల్లాలలో కొన్ని జిల్లాలలోని కళాశాలలకు విడుదల చేసి,మరికొన్ని జిల్లాల కళాశాలలకు ఫీజు బకాయలు విడుదల చేయకపోవడంలో గల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.గతంలో ఫీజుబకాయలు చెల్లించాలని పోరాట బాట పట్టిన రేవంత్ రెడ్డి మరి ప్రస్తుతం విద్యార్థుల ఫీజు బకాయలను ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయకపోతే వేలాదిమంది విద్యార్థులతో ప్రజా భవన్ ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చౌట గణేష్, సవీందర్ నాయక్,మోతే రాజిరెడ్డి,కొత్త వినయ్ యూసుఫ్,మన్సన్,రవి కుమార్,అంజల్ రెడ్డి లు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు నేడు బాలల దినోత్సవం

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి ,నవంబర్ 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదిన మైన నవంబర్ 14న ప్రతి ఏటా మనం జాతీయబాలలదినోత్స వం జరుపుకుంటాము. పిల్లల పై ఉన్న అవ్యాజమైన ప్రేమతో నెహ్రూ వారి అభ్యున్నతికి ఎ న్నో పునాదులు వేశారు. 1955 లో బాలల ఫిలిం సొసైటీని స్థా పించడం, నిర్బంధఉచితవిద్య కు కృషి చేయడం ఇందులోభా గమే. 2026 బాలల దినోత్స వాన్ని నా రోజు, నా హక్కులు, నా భవిష్యత్తుఅనే ఇతివృత్తం తో నిర్వహిస్తున్నారు.అయితే, స్వతంత్ర భారత శతాబ్ది దిశగా అడుగులు వేస్తున్నతరుణం లోనూ, దేశంలో బాలల పరి స్థితి ఆందోళనకరంగానే ఉంది. జాతీయ జనాభాలో దాదాపు 39 శాతం మంది 18 ఏళ్లలోపు పిల్లలే ఉన్నారు. కానీ, జాతీ య కుటుంబ ఆరోగ్య సర్వే ప్ర కారం 5 ఏళ్లలోపు చిన్నారుల లో సుమారు 35 శాతం మంది వయసుకు తగ్గ ఎదుగుదల లేక, 32 శాతం మంది తక్కువ బరువుతోబాధపడుతున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం దేశంలో కోటికి పైగా బాల కా ర్మికులు మగ్గుతుండగా, 23 శాతానికి పైగా బాల్య వివా హాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రతి ఏటా బాలలపై లక్షన్నరకు పైగా నేరాలు నమో దవుతుండటం, అక్రమ రవా ణా బాధితుల్లో 60 శాతం మం ది చిన్నారులే ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మరో వైపు, నాణ్యమైన విద్య అంద కపోవడం, మాధ్యమిక స్థాయి లో డ్రాపౌట్లు ఉండటం, పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లు మరియు సోషల్ మీడియావ్యసనాలకుబానిసల వుతుండటం వారి భవిష్యత్తు ను అంధకారంలోకినెడుతోంది. నేటి బాలల నిర్లక్ష్యం రేపటి దేశానికే పెనుశాపం కాబట్టి, కేవలం వేడుకలకే పరిమితం కాకుండా ప్రతి చిన్నారికినాణ్య మైన విద్య, పౌష్టికాహారం,సుర క్షితమైన వాతావరణం అందిం చాలి. తోటలో మొక్కల్లాంటి మనచిన్నారులనుసుగంధభ రితమైన పువ్వులుగా వికసిం పజేయడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు మరియు పౌరసమాజం సమ ష్టిగా కృషి చేసి బాలల భవి తకు భరోసానిద్దాం,రేపటి దేశ



భవిష్యత్తు నేటి పిల్లల పైనే ఉంది.బాలకార్మిక చట్టాలు నిర్బంధంగా అమలు చేసే అదే ఏ రూపం లో ఉన్న కటినంగా అమలు చేయాలి వారి పై చేసే ఖర్చు అభివృద్ధి కి సోపానం,తల్లిదండ్రులు, సమా జం సమిష్టిగా బాలల వికాసం కు బాధ్యత వహించాలి.

క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

-70వ రాష్ట్రస్థాయి హాకీ పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేటలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 70వ రాష్ట్రస్థాయి హాకీ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడాకారులతో మమేకమై పోటీల నిర్వహణ, పాల్గొంటున్న జట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పది జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులతో మాట్లాడి వారిని ప్రోత్సహించారు. క్రీడా మైదానంలో క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన



వసతి సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థులను వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరచాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి, క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాల పెంపునకు దోహదపడతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించడం గొప్ప విషయమని, ప్రతి క్రీడాకారుడు తన ప్రతిభను ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రబీ సీజన్ ప్రణాళిక, విద్య, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

కామారెడ్డి ,నవంబర్ 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాబోయే రబీ సీజన్ ప్రణాళిక, విద్య, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్‌కు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులు తమకు అందుబాటులో ఉన్న నీటితో సూక్ష్మ సేద్యం పద్ధతులను అవలంబిస్తూ , వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖల సహకారంతో సూచించిన పంటలు వేసుకోవాలని తెలిపారు. రైతు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని, కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాయితీ విత్తనాల పంపిణీ, పంటల మార్పిడి, సూక్ష్మ సేద్య పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని, సగటున రాష్ట్రస్థాయిలో విద్యార్థుల హాజరు 73.74 శాతం ఉండగా, జిల్లా స్థాయిలో 72.21 శాతంగా ఉందని, ఉపాధ్యాయుల హాజరు రాష్ట్ర స్థాయిలో 87.06 శాతం, జిల్లా స్థాయిలో 88.05 శాతంగా నమోదు అయిందని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరుకు అనుగుణంగా విద్యార్థుల హాజరు పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపడేందుకు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగాన్ని పెంచాలని, మరిన్ని



పాఠశాలలు, విద్యార్థులను వాటిలో భాగస్వాములను చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకుల విద్యాసంస్థలు, ఇతర విద్యాసంస్థలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మౌలిక సదుపాయాలను పరిశీలించాలని సూచించారు. సమగ్ర శిక్షా పథకం క్రింద చేపట్టిన సివిల్ పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో ప్రవేశాల లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 96 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో 11 వేల 520 సీట్లకు గాను 7 వేల 107 ప్రవేశాలు నమోదుతో సుమారు 61.69 శాతం సీట్లు భర్తీ అయ్యాయని, సీట్ల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. డిగ్రీ కళాశాలలలో ఎఫ్.ఆర్.ఎస్. విధానంపై దృష్టి సారించాలని తెలిపారు. వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీల ద్వారా ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ



పరిధిలో చేపడుతున్న భూసేకరణ పనుల పురోగతిని సమీక్షించారు. భూసేకరణకు సంబంధించి అవార్డు జారీ, పరిహారం పంపిణీ, భూముల స్వాధీనం మధ్య ఉన్న వ్యత్యాసాలను తగ్గించాలని తెలిపారు. అవార్డు జారీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అర్హులైన భూయజమానులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని, భూసేకరణ ప్రక్రియను నిర్ణీత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని తెలిపారు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రబీ సాగుకు సంబంధించి రైతులకు తక్కువ నీటి అవసరం ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు రాయితీ విత్తనాల పంపిణీపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలను అధికారుల సమన్వయంతో క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నాణ్యమైన విద్యాబోధన జరిగేలా, ప్రభుత్వ విద్య సంస్థలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, డిఇఓ మల్లికార్జున్, ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఇరిగేషన్ డిపిఓ మురళి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల పరిరక్షణకు భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం చిరస్మరణీయం

-గిరిజన యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత ఁ శిఖరాలను అధిరోహించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 13, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నవంబర్ 15న నిర్వహించనున్న జనజాతీయ గౌరవ దినోత్సవంలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనజాతీయ గౌరవ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కామారెడ్డి జిల్లా గిరిజన బాలుర పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పాఠశాలలో కంప్యూటర్ విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి, వారు నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించి, వారి అభ్యసన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం 24 సంవత్సరాల పిన్న వయస్సులోనే బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి, గిరిజనుల భూమి హక్కుల పరిరక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన భగవాన్ బిర్సా ముండా జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం అనంతరం గిరిజనుల హక్కుల పరిరక్షణకు రాజ్యాంగపరమైన రక్షణలు కల్పించడంతో పాటు పార్లమెంట్, శాసనసభలు, పంచాయతీలు, వివిధ ప్రభుత్వ సంస్థల్లో గిరిజనులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, ఇటీవల ప్రభుత్వం విద్యార్థుల భోజన ఖర్చులను సైతం పెంచిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని హిమాచల్ ప్రదేశ్‌లోని పర్వతాన్ని అధిరోహించిన గాంధారి



మండలానికి చెందిన గిరిజన యువకుడు విశ్లావత్ బన్నీ, దక్షిణాసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన విశ్రాంత సైనిక అధికారి సుబేదార్ రవీందర్ కుమార్‌లను జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా సన్మానించిన విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తుచేశారు. గిరిజన యువత ఇటువంటి ప్రతిభావంతుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలతో విద్యను అభ్యసిస్తూ, విద్య, క్రీడలు తదితర అన్ని రంగాల్లో ఉన్నత విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నవంబర్ 15న భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహించనున్న జనజాతీయ గౌరవ దినోత్సవంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వ్యాసరచన పోటీలు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శనలు, ఇతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, తహసీల్దార్ హిమబిందు, ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి, వసతి గృహ సంక్షేమ అధికారి నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన నరాని రాకేష్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండల కేంద్రానికి చెందిన నరాని రాకేష్ ఇటీవల సైంటిస్ట్ గా ఉద్యోగం పొందారు వారిది పేద కుటుంబం అయినా కష్టాలను జయించి సైంటిస్ట్ గా రాణించారు అప్పటినుండి తన పడ్డ కష్టాలు గుర్తుంచుకుని నిరుపేదలు సైంటిస్టులు రాణించాలి నేను కష్టపడి సైంటిస్ట్ అయ్యాను తన వంతు సహాయంగా నిరుపేద కుటుంబాలకు ప్రతినెల ఆర్థిక సాయం అందిస్తున్నాడు అట్టి విషయాన్ని తెలుసుకున్న తోటి మిత్రులు దేశెట్టి రాజశేఖర్ టేకుమల్ల ప్రవీణ్ గామినేని నరేష్ లు ఒక అమ్మాయి నరసింగపురం దేవయ్య కుమార్తె టాపర్ ఉంది కానీ వాళ్ళ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలపగా తక్షణమే స్పందించి 5000 రూపాయలు నరసింగాపురం దేవయ్య కుమార్తెకు వాళ్ల తల్లిదండ్రులు నరాని అనసూయ రాజయ్య చేతుల మీదగా అందజేశారు నిరుపేద కుటుంబాన్ని ఆదుకొని ఉన్నత చదువులు చదువుకునేందుకు ఆర్థిక సాయం అందజేసిన రాకేష్ ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

వెల్జాల్ ఇశ్రాయిపల్లిలో ఉపాధి హామీ పనులకు శ్రీకారం



కల్వకుర్తి నవంబర్ 13 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలంవెల్జాల్ ఇశ్రాయిపల్లిగ్రామంలో ఈ రోజు ఉపాధి హామీ పథకం లో భాగంగా భూమి లేవలింగ్ పనులను గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ఉపాధి హామీ ద్వారా నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు, వ్యవసాయ భూములను అభివృద్ధి చేసే దిశగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయకుమార్, వార్డు సభ్యులు శేఖర్ యాదవ్, శ్రీశైలం, రిపోర్టర్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ బాల్ చెన్నయ్య, కారోబార్ రవి, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

వెల్జాల్ ఇశ్రాయిపల్లిలో ఉపాధి హామీ పనులకు శ్రీకారం

కల్వకుర్తి నవంబర్ 13 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలంవెల్జాల్ ఇశ్రాయిపల్లిగ్రామంలో ఈ రోజు ఉపాధి హామీ పథకం లో భాగంగా భూమి లేవలింగ్ పనులను గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ఉపాధి హామీ ద్వారా నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు, వ్యవసాయ భూములను అభివృద్ధి చేసే దిశగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయకుమార్, వార్డు సభ్యులు శేఖర్ యాదవ్, శ్రీశైలం, రిపోర్టర్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ బాల్ చెన్నయ్య, కారోబార్ రవి, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

త్రికూట శివాలయానికి సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు వినతి



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 13: (తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలోని పురాతన త్రికూట శివాలయానికి విచ్చేసే భక్తులు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆలయానికి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ శ్రీ కేతావత్ శంకర్ నాయక్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం త్రికూట శివాలయం నుంచి లక్ష్మీపురం గ్రామం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు.

530 కోట్లతో మియాపూర్-ఆల్విన్ ఫ్లైఓవర్, అండర్‌పాస్

-రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన సిఎంసి కమిషనర్ సృజన , ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.





తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం నవంబర్ 13.

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ట్రాఫిక్ రద్దీని శాశ్వతంగా నివారించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ.530 కోట్ల మియాపూర్--ఆల్విన్ 6-లేన్ల ఫ్లైఓవర్, రెండు అండర్‌పాస్ బ్రిడ్జిలు (హఫీజ్‌పేట్ నుండి మియాపూర్ మరియు బాచుపల్లి నుండి ఆల్విన్ వైపు) రోడ్డు విస్తరణ పనులను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) కమిషనర్ శ్రీమతి సృజన. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో వారితో పాటు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ , డిప్యూటీ కమిషనర్ (డీసీ) శ్రీ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పురోగతిని అధికారులు వారికి వివరించారు.

రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల బీమా పరిహారం

-ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనతో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా



నంగునూరు, నవంబరు 13(తెలంగాణ పత్రిక):

సామాన్య ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచింది. ఏడాదికి కేవలం రూ.20 ప్రీమియం చెల్లించి బీమా పొందిన ఎల్లంకి వెంకట్ రెడ్డి కుటుంబానికి రూ.2 లక్షల బీమా పరిహారం అందింది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మృతుడి భార్య, నామిని ఎల్లంకి గీతాకు బ్యాంకు మేనేజర్ గోవిందరాం కృష్ణ రూ.2 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఎల్లంకి వెంకట్ రెడ్డి 2024లో మృతి చెందగా, ఆయన బ్యాంకు ఖాతా ద్వారా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనలో చేరి ఏడాదికి కేవలం రూ.20 ప్రీమియం చెల్లిస్తూ బీమా రక్షణ పొందారు. దీంతో నిబంధనల ప్రకారం ఆయన కుటుంబానికి రూ.2 లక్షల బీమా పరిహారం మంజూరైంది. ఈ మొత్తం కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరటనివ్వనుంది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గోవిందరాం కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనతో పాటు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలోనూ చేరి తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని కోరారు. తక్కువ ప్రీమియంతో ప్రమాద బీమా, జీవిత బీమా రక్షణ పొందే అవకాశాన్ని ప్రతి ఖాతాదారుడు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లిలో కల్తీ పెట్రోల్ దందా..శాంపిల్స్ సేకరించి లైసెన్సులు రద్దు చేయాలి!

-బంకులు స్టార్ట్ అయినప్పటి నుండి గాలి మిషన్లే పెట్టని వైనం

- మరుగుదొడ్లు అధ్వాన్నం, కనీస సౌకర్యాలు కరువు

- పెట్రోల్ లో ఇథనాల్ కల్తీతో ఇంజన్లు గోవిందా..శాంపిల్స్ సేకరించి బంకుల లైసెన్సులు రద్దు చేయాలి- ప్రజల డిమాండ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి(తెలంగాణ పత్రిక) నవంబర్, 13

మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఉన్న రెండు పెట్రోల్ బంకుల ఇష్టారాజ్యం, అరాచకం రోజు రోజుకు శృతి మించుతోంది. వాహనదారులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా, నాసిరకం, కల్తీ పెట్రోల్, డీజిల్ ను విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బంకులు పెట్టినప్పటి నుండి గాలి మిషన్లే లేవు!

మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఉన్న రెండు బంకులు ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు వాహనదారులకు ఉచితంగా ఇవ్వాల్సిన గాలి కొట్టే మిషన్లను (ఎయిర్ పంప్) ఏర్పాటు చేయలేదు. పెట్రోలియం డీలర్ షిప్ నిబంధనల ప్రకారం ప్రతి బంకులో తప్పనిసరిగా గాలి, నీరు, శుభ్రమైన మరుగుదొడ్లు ఉండాలి. కానీ ఇక్కడ మాత్రం అధికారుల అండదండలతో నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. గాలి కోసం వాహనదారులు పంక్చర్ షాపుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

మరుగుదొడ్లు నరకం..!

మరుగుదొడ్లు ఉన్నప్పటికీ శుభ్రం చేయరు. నీళ్లు ఉండవు, దుర్వాసనతో భరించలేని స్థితిలో ఉన్నాయి. మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛ భారత్ నినాదం ఈ బంకుల దగ్గర తూట్లు పొడిచినట్లయింది.

అసలు మోసం-కల్తీ పెట్రోల్ తో ఇంజన్లు ఫెయిల్!

ఇదే ఇప్పుడు అతి పెద్ద దోపిడీ. పెట్రోల్ లో 20 శాతం వరకే ఇథనాల్ కలపాలని కేంద్ర ప్రభుత్వ నిబంధన ఉండగా, ఈ బంకుల్లో 30 శాతం పైగా కలుపుతూ కల్తీకి పాల్పడుతున్నారని వాహనదారులు, మెకానిక్ లు ఆరోపిస్తున్నారు. మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని బంకుల్లో తనిఖీలు నిర్వహించి..శాంపిల్స్ సేకరించి..31.2 శాతం ఇథనాల్ కలిపినట్లయితే ఆ బంకులను సీజ్ చేసి, డీలర్ లైసెన్సును రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

-కల్తీ పెట్రోల్ వల్ల..

బైకులు, ఆటోలు స్టార్టింగ్ ట్రబుల్ అవుతున్నాయని, మైలేజీ 10-15 కి.మీ. వరకు పడిపోవడం జరుగుతుందని, ఇంజన్లు త్వరగా హీట్ అయ్యి రిపేర్ ఖర్చులు వేలల్లో రావడం జరుగుతోందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

ప్రజల డిమాండ్ ఏంటంటే..

వెంటనే జిల్లా కలెక్టర్, తూనికలు-కొలతల శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి మొగుళ్ళపల్లిలోని రెండు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ శాంపిల్స్ ను స్వీకరించి ల్యాబ్ కు పంపి పరీక్షించాలి. కల్తీకి పాల్పడుతున్నట్లు తేలితే ఆ బంకుల లైసెన్సులను తక్షణమే రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మండల ప్రజలు, వాహనదారులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

- జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతిరావు.

- ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ పోటీలు.

- 10 ఉమ్మడి జిల్లాల నుంచి 300మంది హాజరు.

కరీంనగర్ నవంబర్ 13 తెలంగాణ పత్రిక





క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతిరావు అన్నారు. 70 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 బాల బాలికల బాస్కెట్బాల్ పోటీలు జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిఇఓ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ జి ఎఫ్ క్రీడలు విద్యార్థుల క్రీడా భవిష్యత్తుకు పునాదులు వేస్తాయన్నారు. క్రీడలతో శారీరక ప్రభుత్వం, మానసిక అభివృద్ధి కలుగుతాయన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ఏదో ఒక క్రీడ నేర్చుకొని ఆ క్రీడలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. అందుకు వ్యాయామ ఉపాధ్యాయులు అవసరమైన శిక్షణను విద్యార్థులకు అందించాల్సి ఉంటుందని తెలిపారు. మరో అతిథి డి సి ఈ బి కార్యదర్శి బలవంతయ్య మాట్లాడుతూ క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. ఎస్ జి ఎఫ్ క్రీడలను జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నామని విద్యార్థులకు, హాజరయ్యే క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తున్నామన్నారు. జిల్లాలో ఎస్జియం క్రీడల నిర్వహణకు అవసరమైన నిధులను డిసిఇబి నుంచి కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా ఎస్జిఎఫ్ కార్యదర్శి ఎల్ బన్సీలాల్ క్రీడా నివేదికను సమర్పిస్తూ రాష్ట్రంలోని ఉమ్మడిపల్లి జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులు కోచ్ మేనేజర్లు టెక్నికల్ అఫీషియల్స్ హాజరయ్యారని తెలిపారు. పోటీలను సెయింట్ ఆల్ఫోన్స్ , సెయింట్ జాన్స్ రెండు పాఠశాలల్లో రెండు బాస్కెట్బాల్ కోర్టులలో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటే క్రీడాకారులను జాతీయస్థాయి ఎస్ జిఎఫ్ క్రీడల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్లకు ఎంపిక చేయనున్నామన్నారు. అంతకు ముందు వివిధ జిల్లాల నుంచి హాజరైన జట్లు మార్చి ఫస్ట్ చేసి అతిథులకు గౌరవ వందనాన్ని సమర్పించాయి. ఈ సందర్భంగా చొప్పదండి సైనిక్ స్కూల్ విద్యార్థుల బ్యాండ్ పార్టీ చేసిన వివిధ విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనను చేశారు. పోటీలలో వ్యాఖ్యాతగా రామానంద తీర్థ వ్యవహరించగా, సెయింట్ ఆల్ ఫోన్స్ ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి సెయింట్ జాన్స్ రాను ఉపాధ్యాయులు సహాయమేరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బాబు శ్రీనివాస్, అంతటి శంకరయ్య, కార్యదర్శి ఆడేపు శ్రీనివాస్, జిల్లా ఎస్జిఎఫ్ కార్యదర్శి ఎల్ బన్సీలాల్, పోటీల నిర్వాహకులు డి సత్యానంద్ ,జీవన్, భార్గవ్, ఫిజికల్ డైరెక్టర్లు సునీల్, అనిల్, కట్టా సంతోష్ కృష్ణ శ్రీధర్ రావు లతోపాటు దాదాపు 80 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోటీల పరిశీలకులు రమేష్ నిజామాబాద్ సునీత మహబూబాబాద్ లు హాజరయ్యారు.

శిలాఫలకాలకే పరిమితమైన పెద్దపల్లి అభివృద్ధి!

-బైపాస్ రోడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి ఎప్పుడు పూర్తి చేస్తారు?

-హామీలు సరే.. అభివృద్ధి పనులేవీ?

-ఎమ్మెల్యేకు బీజేపీ నేత పల్లె సదానందం సూటి ప్రశ్న

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో ఆర్భాటపు ప్రచారం, శిలాఫలకాల ఆవిష్కరణలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం తీవ్రస్థాయిలో విమర్శించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో పెద్దపల్లి నియోజకవర్గానికి సాధించిన అభివృద్ధి ఏమిటో ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల పేరుతో వందలాది శిలాఫలకాలు ఏర్పాటు చేయడం తప్ప, వాటిలో ఎన్ని పనులు పూర్తయ్యాయో చెప్పే పరిస్థితి లేదని విమర్శించారు. ముఖ్యంగా పెద్దపల్లి ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణం ఇప్పటికీ కార్యరూపం దాల్చకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గతంలో పెద్ద కల్వాల నుంచి అప్పన్నపేట వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతామంటూ పెద్ద ఎత్తున హడావుడి చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారని, ఆ తర్వాత భూసేకరణ, రైతులకు నష్టపరిహారం చెల్లింపు వంటి కీలక అంశాలను పట్టించుకోకుండా పనులను అర్ధంతరంగా వదిలేశారని ఆరోపించారు. సుజల స్రవంతి పథకం పేరుతో కొంతమేర మట్టి పోసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. శిలాఫలకాలపై చూపిస్తున్న శ్రద్ధను పనుల పూర్తి చేయడంపై చూపించాలని హితవు పలికారు. పెద్దపల్లి జూనియర్ కళాశాల అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులకు, ప్రజలకు ఉపయోగపడాల్సిన సదుపాయాలు అందుబాటులో లేకుండా పోయాయని అన్నారు. పట్టణంలో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ సైతం నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను దెబ్బతీయడం ఏమిటని ప్రశ్నించారు. పెద్దపల్లి ప్రధాన బజార్ రహదారి పనుల విషయంలో వ్యాపారులను బెదిరించడం, కొందరిపై దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడం ఆందోళనకరమన్నారు. పండుగల సీజన్‌లో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయడం సరికాదని పేర్కొన్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన పెద్దపల్లి పట్టణానికి ప్రత్యేక గుర్తింపుగా ఉన్న కమాన్ చౌరస్తా రూపురేఖలను రాత్రికి రాత్రే మార్చే ప్రయత్నాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పట్టణ చారిత్రక ఆనవాళ్లను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలని, స్థానికుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పదవీకాలంలో మూడేళ్లు గడిచినా పెద్దపల్లి నియోజకవర్గంలో



ప్రజలకు చూపించదగిన అభివృద్ధి పనులు ఏమి చేపట్టారో స్పష్టం చేయాలని పల్లె సదానందం సవాల్ విసిరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉన్నప్పటికీ ఆ విషయాన్ని ప్రజలకు తెలియకుండా చేస్తున్నారని విమర్శించారు. అర్హులైన నిరుపేదలకు ఇళ్లు అందాల్సి ఉండగా, ఆర్థికంగా స్థితిమంతులైన వారికి ఇళ్లు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీరాంపూర్ మండలంలో అర్హులైన పేదలకు ఇప్పటివరకు ఇళ్లు అందకపోవడం బాధాకరమన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలోనూ ఈ పనులు ముందుకు సాగలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా సమస్యకు పరిష్కారం చూపకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బైపాస్ రోడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రచార ఆర్భాటం పక్కనపెట్టి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి. పెద్దపల్లి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైతే భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని పల్లె సదానందం హెచ్చరించారు. పెండింగ్ అభివృద్ధి పనుల సాధన కోసం బీజేపీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ బాలసాని శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఛాతరాజు రమేష్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోర మనోహర్, నాయకులు జిట్టే రాజు, బండి కరుణాకర్, మంథని కృష్ణ, ముత్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం 29 న ప్రారంభం ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా

-వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఐడీఓసీ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కులం మతం ఆదాయంతో సంబంధం లేకుండ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా అమలు ప్రారంభమవుతుందని వెల్లడించారు. నవంబర్ 14 నుంచి పథకంపై విస్తృత ప్రచారం చేపట్టాలని నవంబర్ 18 న ప్రతి గ్రామంలో టాంటాం ద్వారా ప్రచారం నిర్వహించి ప్రజలకు



అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ 19న గ్రామాలు పట్టణ వార్డుల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల కుటుంబ సంపాదన సభ్యుడికి 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు మాట్లాడుతూ అర్హులైన వ్యక్తుల వివరాలు ఆధార్ మొబైల్ నంబర్లు కుటుంబ సభ్యుల వివరాలతో పాటు నామినీ వివరాలను కచ్చితత్వంతో సేకరించాలని సూచించారు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేస్తే వారి వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. దరఖాస్తుల సేకరణ నుంచి డిజిటలైజేషన్ వరకు ఎలాంటి పొరపాట్లు



జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంతకం చేసిన దరఖాస్తులను స్కాన్ చేసి డిజిటల్ విధానంలో బీమా సంస్థకు పంపించాలని అసలు దరఖాస్తులను జిల్లా స్థాయిలో భద్రపరచాలని సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు యుద్ధప్రాతిపదికన దరఖాస్తులు నామినీ వివరాల సేకరణ పూర్తి చేయాలని తెలిపారు. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీకి రూ.5 లక్షల పరిహారం అందించే ప్రక్రియ సజావుగా జరిగేలా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ పథకం అమలులో జిల్లా కలెక్టర్లు స్థానిక సంస్థల అధికారులు పంచాయతీరాజ్ మున్సిపల్ డీఆర్డీఓ మెప్మా తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఏ ఒక్క కుటుంబం కూడా నమోదు ప్రక్రియలో మిగిలిపోకుండ చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల ఉన్నతాధి కారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి



-పంట మార్పిడి, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలి

-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)

పంటల సాగులో నీటి వినియోగాన్ని తగ్గించి, అధిక దిగుబడులు సాధించేలా సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు అవలంబించేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, వివి-జీ రామ్ జీ, భూసేకరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించేలా చర్యలు తీసుకోవాలని, తక్కువ నీటితో సాగయ్యే పంటలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి, ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయడంతో పాటు రైతుల వివరాల నమోదు పూర్తి చేయాలని, కొనుగోళ్లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సన్నధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరు విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. సమగ్ర శిక్షా అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణాలను వేగవంతం



చేయాలని ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వాటిని గుర్తించి నిబంధనల ప్రకారం పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వివి-జీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యతనిస్తూ, జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. జిల్లాలో ఉద్యానవన పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని, సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి, ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వందశాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. సమగ్ర శిక్షా అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. వివి-జీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులను చేపట్టి, భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు వెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, డీఈఓ భోజన్న, డీపీఓ శ్రీనివాస్, సీపీఓ గంగారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, నీటిపారుదల శాఖ అధికారులు రాజేంద్రప్రసాద్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల పత్రాలు పంపిణీ

ఇల్లంతకుంట, నవంబర్ 13 తెలంగాణ పత్రిక

చేయూత పథకం కింద మంజూరైన కొత్త పెన్షన్ల మంజూరు పత్రాలను శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 670 మంది లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పెన్షన్ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులకు ప్రాధాన్యత ఇచ్చి పెన్షన్లు మంజూరు చేశామన్నారు. భర్త మరణించిన వితంతువులకు పెన్షన్ అందించాలని, అలాగే దివ్యాంగులు మరణించినా వారి జీవిత భాగస్వామికి పెన్షన్ కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు. రేషన్ కార్డుదారులకు ఇందిరమ్మ జీవిత బీమా కింద రూ.5 లక్షల భరోసా కల్పిస్తామన్నారు. ఈ పథకాన్ని ఈ నెల 19న సిరిసిల్లలో సీఎం ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో లక్ష్మీరాజం, ఫ్యాక్స్ చైర్మన్ వెంకట రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతగిరి సాహిత్య వినయ్, సర్పంచ్ మామిడి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పార్టీ బలోపేతానికి కృషి చేస్తా... టిఆర్ఎస్ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు సయ్యద్ సాదిక్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 13

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కలకుంట్ల కవితని వారి స్వగృహంలో టిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ సాదిక్ జిల్లా అధ్యక్షురాలు సుమలత సుధాకర్ ఇద్దరు మర్యాదపూర్వకంగా కలిశారు తన పైన నమ్మకం ఉంచి తనకు ఇంతటి పదవి అప్పచెప్పినందుకు సాధిక్ కృతజ్ఞతలు తెలియ చేసారు ఈసందర్భంగా టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత అక్క తో కలిసి పార్టీ పటిష్టత కోసం చెయ్యవలసిన అంశాలు గురించి చర్చిచ్చినట్టు ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ తెలిపారు ఈ సందర్భంగా కవితను కలిసినవారిలో జిల్లా నాయకులు వర్ధ సతీష్, జిల్లా యువజన నాయకులు పూసల వినయ్ మండల మైనారిటీ అధ్యక్షులు అస్లాం ఖాన్, మండల ఇంచార్జీ కూర సురేష్ పటేల్ , ముస్తాబాద్ మండల ఇంచార్జీ ఎడ్ల రమేష్, మాక్బుల్ ఖాన్, అర్ఫాత్ ఖాన్, చాంద్,తదితరులు పాలుగొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, గుడ్ టచ్

-బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించిన బిఎల్ఎస్ఎ కార్యదర్శి ఎం. రాజేందర్.



భద్రాద్రి కొత్తగూడెం నత్య వార్త నవంబర్ 13

జాతీయ బాలల దినోత్సవం 'సురక్షిత బచపన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, ఎం. రాజేందర్ కొత్తగూడెం మండలంలోని కులి లైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల న్యూ గొల్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వారికి వ్యక్తిగత భద్రత (పర్సనల్ సేఫ్టీ) 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' (గుడ్ టచ్ండ బ్యాడ్ టచ్) గురించి సులభమైన ఉదాహరణలతో అవగాహన కల్పించారు. అపరిచితులు లేదా ఇతరుల నుంచి ఎటువంటి అసౌకర్య స్పర్శ ఎదురైనా భయపడకుండా వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు లేదా సంబంధిత అధికారులకు ధైర్యంగా చెప్పాలని సూచించారు. బాలల రక్షణ, వారి హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. పావని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, శ్రావణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా కవి కాళోజి నారాయణరావు.

-ప్రజల మనిషి,తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన ప్రజాకవి. కాళోజీ నారాయణరావు వర్ధంతి

-ఇవే మా బీసీ సాధికారిత సంఘం పక్షాన అశ్రు నివాళులు అర్పిస్తూ..

-పొలాస నరేందర్ ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ

వేములవాడ, నవంబర్,13, తెలంగాణ పత్రిక.

తెలంగాణ భాష,యాసలతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించి.తెలంగాణ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ప్రజాకవి కాళోజీ అని,తెలంగాణ ప్రజల కష్టాలను, ఆకాంక్షలను అక్షరాయుధాలుగా మలిచిన ప్రజాకవి కాళోజీ నారాయణ రావు. పొలాస నరేందర్ రాష్ట్ర బీసీ నేత నివాళులు అర్పిస్తూ అన్నారు.కోట్లాడి సాధించుకున్న తెలంగాణ ఫలాలు అన్ని వర్గాలకు,అన్ని రంగాల్లో జనాభా దామాషాన అందాలని,ఎందరో మహానుభావుల కృషి,త్యా గాల పలితంగ సాధించుకున్న తెలంగాణలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం, సమ న్యాయం,ఆత్మ గౌరవం లభించాలని కోరుకుంటున్నానని పొలాస నరేందర్ అన్నారు. ప్రజాస్వామిక విలువల గురించే కాదు,ప్రజా స్వామ్యాన్ని ఆరోగ్యకరంగా కాపాడుకోవడంలో పౌరుల బాధ్యత,పాత్ర గురించి తన కవితల్లో నొక్కి చెప్పేవారని, ప్రజాస్వామ్యంలో పౌరుడెప్పుడు కళ్ళు తెరిచి ఉండాలని కాళోజీ చెప్తుంటారన్నారు.

చేయూత పెన్షన్లతో పేదల జీవితాలలో వెలుగులు

-లక్షలాది మందికి పెన్షన్లు ఇస్తూ గ్యారంటీలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం.

-డిసిసి అధికార ప్రతినిధి వై. శ్రీనివాసరెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 13

అర్హులందరికీ చేయూత పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సన్న బియ్యం, ఉచిత కరెంటుతో పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భర్తలను కోల్పోయి బ్రతుకు భారమై నానా కష్టాలు పడుతున్న టువంటి వితంతు మహిళలకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు, గీత చేనేత మరియు డయాలసిస్ వ్యాధిగ్రస్తులైన నిరుపేదలైనటువంటి4.50 నాలుగున్నర లక్షల మంది పేదలకు చేయూత పెన్షన్లు మంజూరి చేయటం, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు సన్న బియ్యం,ఉచిత కరెంటు రైతన్నలకు రైతు భరోసా, ఉచితవిద్య వైద్యం, బీమా సౌకర్యాలు కల్పిస్తూ పేదల జీవితాలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వెలుగులు నింపడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని కొనియాడారు. కొంతమంది అర్హులైన వారికి కూడా చిన్న చిన్న కండిషన్లతో అధికారులు పెన్షన్లు ఆపారని వారికి కూడా తక్షణమే తిరిగి పెన్షన్లు ఇవ్వాలని చెప్పారు. అదేవిధంగా రెండో విడతలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వృద్ధులు అందరికీ పెన్షన్లు వచ్చే విధంగా కృషి చేయాలని అధికారులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్, బిజెపి వారు ఎన్ని విమర్శలు చేసినా ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా మళ్లీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరుగుతుందని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ సానుకూల స్పందన

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్13:

జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ను కలిసి, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 1,200 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న విషయాన్ని తెలియజేయడం జరిగింది. జిల్లాలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఏర్పాటు చేసుకున్న విషయాన్ని కలెక్టర్ వివరించి, జేఏసీ తరఫున మర్యాదపూర్వకంగా పరిచయం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మా విజ్ఞప్తికి ఎంతో సానుకూలంగా స్పందిస్తూ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన జీతాల చెల్లింపులు, ఐ ఎఫ్ ఎం ఐ ఎస్. నమోదు, ఈపీఎఫ్. ఈ ఎస్ ఐ తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.జిల్లాలోని సుమారు 1,200 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మన ఐక్యతే మన బలం మన హక్కులే మన లక్ష్యం. వేముల లక్ష్మీరాజం అధ్యక్షులు,రాజన్న సిరిసిల్ల జిల్లా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ.

విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా ఫుడ్ ఫెస్టివల్

-స్వయంగా వివిధ రకాల ఆహార పదార్థాల తయారీ.. ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థుల ప్రదర్శన



నవంబర్ 13 తెలంగాణ పత్రిక



విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీయడంతో పాటు పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది.మరికల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొని వివిధ రకాల ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు.వాటి తయారీ విధానం,పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.విద్యార్థుల్లో ఆచరణాత్మక జ్ఞానం, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు.విద్యార్థుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. నాగరత్నమ్మ,సర్పంచ్ చెన్నయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొక్కల హర్షవర్ధన్ రెడ్డి,మల్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి,రఘు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చిన్నగూడెం చెరువులో తుమ్మచెట్ల నరికివేతపై తెలంగాణ పత్రికలో వచ్చిన వార్త కథనానికి కదిలిన ప్రభుత్వ యంత్రాంగం

-చిన్నగూడెం చెరువులో తుమ్మ చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకుంటాం... డిఈ జనార్ధన్

-చెట్లను నరికిన వారిపై ఫారెస్ట్ రెవెన్యూ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు

మాడ్గులపల్లి//నల్గొండ//నవంబర్ 13:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం ఆగమోత్కూర్ గ్రామ పంచాయతీ ఆమ్లెట్ అయిన చిన్నగూడెం గ్రామ చెరువులో ఉన్న తుమ్మచెట్టు నరికివేత ఘటనపై తెలంగాణ పత్రికలో వచ్చిన కథనానికి ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించారు చిన్న గూడెం చెరువు పరిసర ప్రాంతాలలో సుమారు 25 నుంచి 30 చెట్ల నరికివేత ఘటనపై ఇరిగేషన్ డిఈ జనార్ధన్ స్పందిస్తూ చెట్లను నరికిన వారిని గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ ఈ ఘటన పై ఫారెస్ట్ రెవెన్యూ అధికారులతో పాటు పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు ఇవ్వడం జరిగింది ప్రభుత్వ ఆస్తులను నష్టం కలిగిస్తున్న చెట్లను నరికి వేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. చెరువు పరిసరాలలోని ప్రభుత్వ చెట్లను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ పలకరింపు



-మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి కలిసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

తెలంగాణ పత్రిక -- దమ్మపేట నవంబర్ 13



రాజకీయాల్లో వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పటికీ వ్యక్తిగత సంబంధాలు, పరస్పర గౌరవానికి ప్రాధాన్యమిస్తూ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ఆత్మీయంగా కలిశారు. దమ్మపేట మండల పర్యటనలో భాగంగా తాటిసుబ్బన్నగూడెం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, అక్కడి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఆప్యాయంగా పలకరించుకుని పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించుకున్నారు. రాజకీయంగా భిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా సత్సంబంధాలు కొనసాగించడం, ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వడం ప్రజాస్వామ్య రాజకీయాల్లో మంచి సంప్రదాయమని ఈ కలయిక చాటిచెప్పింది. రాజకీయాలు ఎన్నికలకే పరిమితం కావాలని, వ్యక్తుల మధ్య ఆప్యాయతలు, గౌరవం ఎప్పటికీ కొనసాగాలని చాటిచెప్పిన ఈ ఆత్మీయ భేటీ స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

డ్రగ్స్ వినియోగంతో ఒక వ్యక్తి జీవితం కాదు, మొత్తం వ్యవస్థకే పెను ముప్పు



-ప్రజాస్వామ్యం లో ఓటు మన వజ్రాయుధం, యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి.

-జిల్లా సంక్షేమ అధికారి మరియు స్వీప్ నోడల్ ఆఫీసర్, శ్రీమతి ఈ పి ప్రేమలత.

వెంకటాపురం. (నూగురు) నవంబర్ 13 తెలంగాణ పత్రిక





శుక్రవారం వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫెడ్.స్వచ్ఛంద సంస్థ ప్రాంగణంలో సంస్థ డైరెక్టర్ బ్రదర్ లూర్దు రాజ్. అధ్యక్షతన యువతకు డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ, అవగాహన కార్యక్రమం మరియు అథ్లెటిక్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి ఁ స్వీప్ నోడల్ ఆఫీసర్. ఈ పి.ప్రేమలత. ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ తో ఒక వ్యక్తి జీవితం కాదు, మొత్తం వ్యవస్థకే పెను ముప్పు అని అన్నారు. నేడు సమాజంలో జరిగే చాలా రకాల హింసకు కారణం డ్రగ్స్, మత్తు మరియు మాదక ద్రవ్యాల వినియోగమే అని తెలిపారు. డ్రగ్స్ కి బానిసలైన వారు మానవత్వం మరిచి క్రూరంగా ప్రవర్తిస్తారని అన్నారు. నేటి యువతరమే దేశ భవిష్యత్తుకు పట్టుకొమ్మలు కావున యువతరం శారీరక శ్రమ, ఆరోగ్యవంతమై జీవన శైలి తోనే నిండు భవిష్యత్తును పొందాలని, తద్వారా క్రమ శిక్షణ, పట్టుదల మరియు అంకితభావం గల యువతను కలిగి ఉన్న దేశంగా మనదేశ కీర్తిని ప్రపంచానికి చాటాలని సూచించారు. అనంతరం స్వీప్ అవగాహనలో భాగంగా ప్రజాస్వామ్యం లో ఓటు మన వజ్రాయుధమని, ఓటు హక్కు ప్రాముఖ్యత, సమాజ అభివృద్ధిలో ఓటు ప్రాధాన్యం, సక్రమం ఓటు వినియోగంలో యువత పాత్ర గూర్చి వివరించారు. ఓటు అర్హత వయస్సున్న ప్రతీ యువతీ యువకుడు ఓటరు నమోదు చేసుకోవాలని, అలాగే ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్క యువతీ, యువకులు ఓటు హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. యువత తలుచుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చు కావున ఓటు హక్కును వినియోగించుకొని సమర్థమైన నాయకత్వాన్ని ఎన్నుకుని దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కాఫెడ్ సంస్థ డైరెక్టర్ బ్రదర్ లూర్దు రాజ్. మాట్లాడుతూ ఈ సమాజ దిశ, దశను మార్చే అద్వితీయమైన శక్తి యువతరానికి ఉందని, అలాంటి యువతరం మత్తు, మాదక ద్రవ్యాల మాయలో పడి తమ జీవితాలను నాశనం చేసుకోకుండా వారికి సరైన మార్గనిర్దేశం చేయడం కోసం మా కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపురం ఁ వాజేడు మండలాలనుండి విచ్చేసిన యువకులకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే యువత మత్తు వైపు కాకుండా క్రీడలవైపు దృష్టి సారించి క్రీడా స్ఫూర్తితో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే సందేశంతో క్రీడా పోటీలను కూడా ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. అనంతరం స్థానిక వెంకటాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ.మరియు బాల్య వివాహ నిరోధక అధికారి . ఇందిరమ్మ. బాల్య వివాహ నిషేధ చట్టం – 2006 లోని అంశాలను వివరించి బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దామని కోరారు. చివరగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు నుండి విచ్చేసిన ప్రొటెక్షన్ ఆఫీసర్. హరికృష్ణ మాట్లాడుతూ పోక్సో చట్టం – 2012 లోని అంశాలను సంపూర్ణంగా వివరించారు. యువత మైనర్ పిల్లల పట్ల ఎలా వ్యవహరించాలి అనే విషయాలను తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ యువకులుగా మన సామాజిక బాధ్యతని, చిన్నారులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలైన జట్లకు క్రీడా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బ్రదర్ జయరాజ్ మరియు ఫాదర్ జోజప్ప చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాఫెడ్ సంస్థకి చెందిన వెంకటాపురం ఁ వాజేడు మండలాల ఎన్యూమరేటర్లు మరియు సిబ్బంది, వెంకటాపురం ఁ వాజేడు మండలాలనుండి విచ్చేసిన 400 పైగా మంది యువకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల విద్యాభివృద్ధికి దాతల చేయూత...అభినందనీయం!

- సర్పంచ్ భవాని నవీన్ కుమార్

నంగునూరు/చిన్నకోడూరు, నవంబర్ 13(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని చిన్నకోడూరు మండలం రామంచ సర్పంచ్ భవాని నవీన్ కుమార్ అన్నారు. విద్యార్థులకు చిన్న వయసు నుంచే ప్రోత్సాహం అందించడం ద్వారా వారిలో చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో దాత నాగప్రసాద్ రూ.7,500 ఆర్థిక సహాయంతో యూకేజీకి చెందిన 25 మంది చిన్నారులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థులందరికీ మిఠాయిలు అందజేసి బాలల దినోత్సవ వేడుకల్లో ఆనందాన్ని నింపారు.ఈ సందర్భంగా సర్పంచ్ భవాని నవీన్ కుమార్ మాట్లాడుతూ.. రామంచ ప్రాథమిక పాఠశాల ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ ఉపాధ్యాయుల సూచనలు పాటించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని చిన్నారులకు సూచించారు. దాత నాగప్రసాద్ అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్తవ్వ సూచించారు. విద్యార్థుల అభ్యున్నతికి దాతలు అందించే ప్రతి సహకారం పాఠశాలల అభివృద్ధికి దోహదపడుతుందని



పేర్కొన్నారు. దాత నాగప్రసాద్ మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలు చేపట్టడం తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. రామంచ పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులోనూ తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. అంతకు ముందు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవ ప్రాముఖ్యతను, బాలల హక్కులు, విద్య ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాంసాని వెంకట సురేశ్ కుమార్, ఉపాధ్యాయులు సునీత, అబేదా బేగం, వరప్రసాద్, స్వరూప, స్వప్న, కళ్యాణి, రమ్య, సిబ్బంది లావణ్య, పోచవ్వ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మూడు వార్డులకు నూతన కమిటీల నియామకం

-సమాజ ఐక్యత, యువత భాగస్వామ్యంతో సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్ష

తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం బలోపేతమే లక్ష్యంగా సిరిసిల్ల పట్టణంలోని 29, 33, మరియు 38వ వార్డులకు నూతన కార్యవర్గ కమిటీలను సంఘం నాయకత్వం ఏకగ్రీవంగా నియమించింది. క్షేత్రస్థాయిలో కులబాంధవులను సంఘటితం చేయడంతో పాటు, సామాజిక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు చేపట్టినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వార్డు కమిటీల వివరాలు కింది విధంగా ఉన్నాయి:

29వ వార్డు కమిటీ:

అధ్యక్షులుగా గజ్జెల్లి అశోక్ (తండ్రి: మల్లేశం), ఉపాధ్యక్షులుగా ఆడెపు కనకయ్య (తండ్రి: సిద్దయ్య), బచ్చు రాజు (తండ్రి: కాశీనాథం), ప్రధాన కార్యదర్శిగా కుస్మ శ్రీనివాస్ (తండ్రి: రాంచంద్రం), కార్యదర్శులుగా వేముల శ్రీధర్ (తండ్రి: రామలింగం), గజ్జెల్లి వినయ్ (తండ్రి: కృష్ణ హరి), కార్యవర్గ సభ్యులుగా పత్తిపాక నవీన్ (తండ్రి: లక్ష్మీనారాయణ), మోర రమేష్ (తండ్రి: రాజయ్య), కోడం లక్ష్మణ్ (తండ్రి: నరసయ్య) నియమితులయ్యారు.

33వ వార్డు కమిటీ:

అధ్యక్షులుగా రాజుల విద్యాసాగర్ (తండ్రి: శివరాం), ఉపాధ్యక్షులుగా ఎల్గం అభిలాష్ (తండ్రి: మల్లేశం), బొడ్డు భాస్కర్ (తండ్రి: నారాయణ), ప్రధాన కార్యదర్శిగా సిరిసిల్ల సాయి కృష్ణ (తండ్రి: కిషన్), కార్యదర్శులుగా ముడం అశోక్ (తండ్రి: రాములు), బోద్దుల సుభాష్ (తండ్రి: లక్ష్మి నారాయణ), కార్యవర్గ సభ్యులుగా యెలగొండ కేదారి (తండ్రి: నాంపల్లి), గాజుల ఉమాపతి (తండ్రి: శివరాం), దూస శంకర్ (తండ్రి: మల్లయ్య), సిరిసిల్ల శ్యామ్ (తండ్రి: కిషన్), ఎలిగేటి శ్రీనివాస్ (తండ్రి: కనకయ్య) నియమితులయ్యారు.

38వ వార్డు కమిటీ:

అధ్యక్షులుగా నల్ల దక్షిణామూర్తి (తండ్రి: లక్ష్మీరాజం), ఉపాధ్యక్షులుగా సిరిసిల్ల రామస్వామి (తండ్రి: ఆగయ్య), ఈగ రాజయ్య (తండ్రి: సాహెబ్), ప్రధాన కార్యదర్శిగా మూశం రాజయ్య (తండ్రి: నారాయణ), కార్యదర్శులుగా గున్నాల



ఇస్తారి (తండ్రి: లింగయ్య), వడ్లకొండ దేవదాస్ (తండ్రి: సిద్దయ్య), కార్యవర్గ సభ్యులుగా వంగ లక్ష్మీనారాయణ (తండ్రి: సాయన్న), రిక్కిమల్లె ప్రకాష్ (తండ్రి: కనకయ్య), గోసికొండ సనకసనందం (తండ్రి: మురారి), గుజ్జే దత్తు (తండ్రి: మల్లయ్య), వాసం రాజు (తండ్రి: చిన్న వీరయ్య), లగిశెట్టి రాములు (తండ్రి: నరసయ్య) నియమితులయ్యారు.

యువత భాగస్వామ్యం, సమాజ ఐక్యతే ప్రధాన ధ్యేయం:

ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ, నూతన కమిటీల నియామకం సమాజంలోని సంఘటిత శక్తికి మరింత బలాన్ని చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డుల పరిధిలోని ప్రతి కుటుంబాన్ని కలుపుకొని, అందరి సంక్షేమం కోసం కమిటీలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పద్మశాలి యువతీయువకులను సంఘంలో సభ్యులుగా చేర్పిస్తూ, భవిష్యత్తు తరాలను సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడంలో వార్డు కమిటీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఐక్యత మన బలం, సమాజ అభివృద్ధి మన లక్ష్యం, పద్మశాలీల సంక్షేమం మన ధ్యేయం అనే నినాదంతో ముందుకు సాగాలని పేర్కొంటూ, మూడు వార్డుల నూతన అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులందరికీ పట్టణ పద్మశాలి సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్.

తెలంగాణ పత్రిక నవంబర్ 13 కరీంనగర్ ప్రతినిధి :

రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి, వారికి ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కోరారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్‌పల్లి, చర్లబూత్కూర్, ముగ్ధంపూర్ గ్రామాల్లో ఐకేపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.ప్రస్తుతం రైస్ మిల్లర్లు నేరుగా గ్రామాలకు వచ్చి రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తుండటంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావడం తగ్గుతోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ ధాన్యానికి రూ.3,100 వరకు ధర లభిస్తుండగా, ప్రభుత్వ కొనుగోలు ధర రూ.2,900 ఉంటే రైతులు ప్రభుత్వ కేంద్రాలకు ఎందుకు ధాన్యం విక్రయిస్తారని ప్రశ్నించారు. బహిరంగ మార్కెట్ ధరకు సమానంగా ప్రభుత్వం ధర కల్పిస్తే రైతులంతా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకొస్తారని పేర్కొన్నారు. హమాలీ ఖర్చులు, తాలు, తరుగు పేరుతో రైతులకు అదనపు భారం పడకుండా చూడాలని సూచించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతుల వద్దకే వచ్చి



ప్రైవేటు వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో పండిన ధాన్యం మన రాష్ట్ర అవసరాలకే ఉపయోగపడేలా సివిల్ సప్లై ద్వారా కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపై రైతులకు నమ్మకం కలిగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, బహిరంగ మార్కెట్ ధరకు సమా నంగా ధర చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ఈసారి 25 నుంచి 30 శాతం ధాన్యం మాత్రమే వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గంగుల కమలాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, కరీంనగర్ ఫ్యాక్ట్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, దుర్షెడ్ ఫ్యాక్స్ చైర్మన్ తోట తిరుపతి, చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య, చెర్ల బూతుకూరు సర్పంచ్ కూర నరేష్ రెడ్డి, ముగ్దమ్ పూర్ సర్పంచ్ సీనమ్మ, పలువురు గ్రామ ప్రతినిధులు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, అధికారులు, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తెలంగాణ పత్రిక నవంబరు 13 ఆలేరు

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పెన్షన్ల పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతు తెలంగాణలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. సమాజంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వారికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద కుటుంబాలకు ఆసరా పెన్షన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ప్రతి నెలా అందే పెన్షన్‌తో వారి నిత్యావసర అవసరాలకు ఆర్థిక తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా తన వంతు బాధ్యతగా పనిచేస్తానని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు.

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని్ తనిఖీ చేసిన జిల్లా అధికారులు

పెన్ పహాడ్ మండలం తెలంగాణ పత్రిక నవంబర్ 13



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ నాజియా డాక్టర్ శ్రీశైలం శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వివిధ విభాగాల రిజిస్టర్లు, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీ లించారు. పీహెచ్‌సీ పరిధిలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్ర మాల ప్రగతిపై ఆరా తీసి, వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా గర్భిణులను సకాలంలో నమోదు చేయడంతో పాటు దశల యాంటెనాటల్ చెకప్‌లు, హెచ్‌పీ ఎల్‌సీ పరీక్షలను వంద శాతం పూర్తి చేయాలి. అని అదేవిధంగా పెండి ంగ్‌లో ఉన్న ఐఎఫ్ఏ మాత్రల పంపిణీని వెంటనే పూర్తి చేసి, గర్భిణులు క్రమం తప్పకుండా వాడేలా చూడాలి. ప్రతి గర్భిణీకి పక్కాగా బర్త్ ప్లాన్ సిద్ధం చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షిత ప్రసవాలు జరిగేలా ప్రోత్స హించాలని వారు కోరినారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పూర్తి స్థాయిలో ఇమ్యునైజేషన్, అర్హులైన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలి. ఈ యొక్క కార్యక్ర మంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఆరోగ్య విస్తరణ అధికారి హెచ్ఈవో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోలాట బృందానికి రూ.11 వేల ప్రోత్సాహకం



తెలంగాణ పత్రిక నవంబర్ 13,కేతేపల్లి:

మండలంలోని ఇప్పలగూడెం గ్రామ మహిళలు నూతనంగా కోలాట బృందాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నెల రోజులుగా కోలాటంలో శిక్షణ పొందుతున్న మహిళలను ప్రోత్సహించేందుకు గ్రామ కాంగ్రెస్ నాయకులు మేకల విక్రమ్, రాజకుమారి, మోదాల రామచంద్రు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు గుత్తా మాధవరెడ్డి ఆధ్వర్యంలో బృంద సభ్యులు నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశంను కలిశారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్న ఎమ్మెల్యే బృందానికి రూ.11 వేల ఆర్థిక సాయం అందజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. సహకరించిన ఎమ్మెల్యేకు కోలాట బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.